


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 290, పేజీలు - 08

మంగళవారం, ఏప్రిల్ 7, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## ఎన్నికలకు ముందు మరో పహల్గామ్ దాడి.?

**- మమతా బెనర్జీ షాకింగ్ వ్యాఖ్యలు**



కోల్కతా (ప్రశ్న న్యూస్) కేంద్రంలోని బీజేపీ సర్కారుపై తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ్ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు గుప్పించారు. బెంగాల్‌లో ఎన్నికలకు ముందు 'మరో పహల్గామ్ తరహా దాడికి బ్లూప్రింట్ సిద్ధం చేసిందా?' అంటూ దీదీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై బీజేపీ స్పందిస్తూ తృణమూల్ కాంగ్రెస్ హిందూ వ్యతిరేకి అని, మైనారిటీల ఓట్ల కోసం ఇంతగా దిగజారిపోయిందని మండిపడింది. నాడియా జిల్లా బెతుదహరిలో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో బెంగాల్ సీఎం మాట్లాడుతూ కోల్‌కతాపై దాడిచేస్తామన్న

2లో..



# తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తాం

**- ఆదిలాబాద్ పర్యటనలో రేవంత్ సంచలన ప్రకటన**

- ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా వేదికలపై మాట్లాడే అవకాశం కల్పిస్తున్నామన్న సీఎం
- ఆదిలాబాద్ జిల్లాలో అతిపెద్ద పారిశ్రామిక వాడను ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడి
- జిల్లాలో త్వరలో యూనివర్సిటీ నిర్మిస్తామన్న సీఎం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కీలకమైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో నిర్వహించిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" బహిరంగ సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సుమారు 1,238 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు ,ప్రారంభోత్సవాలు చేశారు. ఆదిలాబాద్‌ను పాలమూరు జిల్లాతో సమానంగా అభివృద్ధి చేస్తామని, ఈ ప్రాంతం ఇకపై వెనుకబడిన జిల్లాగా



ఉండబోదని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి తన పర్యటనను బాసర జ్ఞాన సరస్వతీ అమ్మవారి దర్శనంతో ప్రారంభించారు. ఆలయ అభివృద్ధి కోసం 225 కోట్లతో చేపట్టిన

2లో..

## బాసర ఆలయంలో మనవడికి అక్షరాభ్యాసం

**- బాసర పర్యటించి, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం రోజున నిర్మల్ జిల్లాలోని బాసరను సందర్శించారు. ఈ సందర్భంగా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అంతకంటే ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మనవడు రియాన్ష్‌కు బాసర సరస్వతీ దేవి ఆలయంలో అక్షరాభ్యాసం చేయించారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఆయన సతీమణి గీత, కుమార్తె నైమిషా రెడ్డి దంపతులు, మనవడు రియాన్ష్ ఉన్నారు. ముందుగా సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా బాసర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల నుంచి ఆశీర్వచనం అందుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తన మనవడు రియాన్ష్‌కు అక్షరాభ్యాసం చేయించారు. బాసర ఆలయ ప్రధాన అర్చకుడు సంజీవ్ మహారాజ్ రియాన్ష్ కు పలక బలపంతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,

2లో..

## దిక్కుమాలిన వైసీపీ మాత్రమే

# రాష్ట్రానికి ద్రోహం చేసింది

**- యాడికి లో 'జలధార' 100 రోజుల యాక్షన్ ప్లాన్ విడుదల**

- అమరావతే ఏకైక రాజధాని.. పిచ్చి ముదిరి మావిగన్ అంటున్నారన్న సీఎం
- పెట్టుబడులను అడ్డుకుంటున్నారని వైసీపీ నేతలపై తీవ్ర విమర్శలు
- జలధారతో ప్రతీ ఎకరాకు నీరు ఇస్తామని హామీ

అమరావతి (ప్రశ్న న్యూస్) 'పార్లమెంటులో 50 పార్టీలు ఉంటే, అందులో 49 పార్టీలు అమరావతికి మద్దతు పలికితే, ఒక్క దిక్కుమాలిన వైసీపీ మాత్రమే రాష్ట్రానికి ద్రోహం చేసింది" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యర్థి పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర రాజధాని ఏదంటే 'అమరావతి' అని గర్వంగా చెప్పుకునే రోజు వచ్చిందని, గత పాలకులు ఆడిన మూడు ముక్కలాట ముగిసిందని అన్నారు. అనంతపురం జిల్లా యాడికిలో సోమవారం జరిగిన 'జలధార.. నీటి




భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత'

2లో..

# తులం బంగారం హామీపై కీలక వ్యాఖ్యలు

- వంద శాతం హామీలన్ని అమలు చేస్తామన్న మంత్రి శ్రీధర్ బాబు
- ఇప్పటికే మెజారిటీ హామీలను అమలు చేశామని వెల్లడి
- సీఎం, మంత్రుల మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారాన్ని కొట్టిపారేసిన మంత్రి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో మేనిఫెస్టో రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. అన్ని వర్గాలను ఆకట్టుకునేలా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ప్రకటించగా ప్రజలు ఆ పార్టీకి పట్టం కట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పలు గ్యారంటీలను అమలు చేసింది. అందులో ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మీ ఫ్రీ బస్ జర్నీ, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత కరెంట్, రైతు రుణమాఫీ వంటి ఉన్నాయి. అయితే ఈ ఆరు గ్యారంటీల్లో ఒకటైన కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం హామీ ఇప్పటి వరకు నెరవేర్చలేదు. కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రతిసారి తులం బంగారం హామీపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు గడుస్తున్నా ప్రధానమైన హామీలు అమలు చేయకుండా మొండి చేయి చూపించిందని విమర్శలు




గుప్పిస్తున్నాయి. ఇటీవల బండి సంజయ్ సైతం సీఎం రేవంత్ రెడ్డికి ఆరు గ్యారంటీల అమలుపై సవాల్ విసిరారు.
ఈ నేపథ్యంలో హామీల అమలుపై తాజాగా ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక కామెంట్స్ చేశారు. తాము ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో మెజార్టీ హామీలు అమలవుతున్నాయని చెప్పారు. మిగతావి కూడా త్వరలోనే అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

2లో..

## స్థానిక రైతులతో, వ్యవసాయ కూలీలతో ముఖాముఖి

**- పెండేకల్ రిజర్వాయర్ వద్ద రైతులతో మాట్లాడిన చంద్రబాబు**



అమరావతి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి చంద్రబాబు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల నుంచి నేరుగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికి సమీపంలో ఉన్న పెండేకల్ రిజర్వాయర్ వద్ద ఆయన స్థానిక రైతులతో, వ్యవసాయ కూలీలతో ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వ పథకాల

2లో..

## బెంగళూరు నుంచి సికింద్రాబాద్‌కు ఊపిరితిత్తులు

**- ఎయిర్‌పోర్టు నుంచి గ్రీన్ ఛానెల్ ద్వారా తరలింపు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరం మరోసారి ఒక గొప్ప మానవీయతకు వేదికైంది. బెంగళూరు నుంచి విమానంలో తరలివచ్చిన ఊపిరితిత్తులను, సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్న ఒక రోగికి అందించేందుకు గ్రీన్ ఛానల్ ద్వారా సాగించిన ఈ ప్రయాణం ప్రతి ఒక్కరిని కదిలిస్తోంది. సమయం అత్యంత విలువైన ఈ క్లిష్ట సమయంలో, ఒక ప్రాణాన్ని నిలబెట్టేందుకు అధికార యంత్రాంగం, సామాన్య ప్రజలు ఏకమైన తీరు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. శంషాబాద్ విమానాశ్రయం నుంచి కిమ్స్ ఆస్పత్రి వరకు ఉన్న సుమారు 35 కిలోమీటర్ల దూరాన్ని అత్యంత వేగంగా అధిగమించేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అద్భుతమైన సమన్వయాన్ని ప్రదర్శించారు. సైరన్ మోగిస్తూ దూసుకెళ్లే అంబులెన్స్‌కు ఎక్కడా ఆటంకం కలగకుండా,

2లో..

## అధికారం అంటే గొప్ప బాధ్యత

**- 'పీపుల్స్ మార్చ్' పాదయాత్రతో ప్రజల కష్టాలను తెలుసుకున్నామన్న భట్టి**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా పిప్రి బహిరంగ సభలో మాట్లాడుతూ, 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నామని, తమకు అధికారం అంటే హోదా కాదు, బాధ్యత అని ఆయన అన్నారు. కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లను రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ. 5 లక్షల ఇందిరమ్మ బీమా పథకాన్ని తీసుకువచ్చామని, ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వేగంగా సాగుతోందని చెప్పారు. సామాజిక అంతరాలు లేని సమాజం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' నిర్మిస్తున్నామని తెలిపారు.

2లో..



## బంజారా నేతలతో కల్వకుంట్ల కవిత భేటీ

**- తన పార్టీకి అండగా ఉండాలని విన్నపం**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు తెరలేపుతూ, ఈ నెల 25న కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన వ్యూహాలకు పదును పెడుతున్నారు. అన్ని వర్గాల మద్దతు కూడగట్టే పనిలో భాగంగా, సోమవారం ఆమె హైదరాబాద్‌లో బంజారా సామాజిక వర్గ ప్రముఖులతో భేటీ అయ్యారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత ఆయనతో పాటు పలువురు బంజారా ప్రముఖులతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. తన కొత్త రాజకీయ ప్రయాణానికి మద్దతు తెలపాలని



2లో..

## క్రిటికాలిటీని సాధించిన ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్

**- ఇది భారతదేశం గర్వించదగిన రోజు అన్న ప్రధాని**



కల్పాక్కం (ప్రశ్న న్యూస్) భారత అణుశక్తి కార్యక్రమంలో మరో చారిత్రక అధ్యాయం లిఖితమైంది. తమిళనాడులోని కల్పాక్కంలో ఏర్పాటు చేసిన

2లో..

## కాల్పుల విరమణకు ఇరాన్ షరతులు

- అమెరికా అంగీకారం కష్టమే
- భీకరదాడులు తప్పవా.?



టెహ్రాన్ (ప్రశ్న న్యూస్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ వేదికగా ఇరాన్‌కు

2లో..

## ఏప్రిల్ 10 నుంచి అసలైన ఎండలు

**- గరిష్ఠంగా 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు, నిపుణుల హెచ్చరికలు**

2లో..



## ఎన్నికలకు ముందు మరో పహల్గామ్ దాడి.?

పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా అసిఫ్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఆదివారం కూచ్ బెహార్ ర్యాలీలో పాల్గొన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, పాక్ మంత్రి బెదిరింపులపై ఎందుకు స్పందించలేదని దీదీ ప్రశ్నించారు."కోల్‌కతాపై దాడిచేస్తామని పాకిస్థాన్ రక్షణ మంత్రి బెదిరింపులకు దిగారు, దీనిపై ప్రధాని మోదీ కనీసం స్పందించలేదు, కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఎందుకు చెప్పలేదు? ఇందుకు కారణం ఏంటి? ఏదైనా బ్లూప్రింట్ ఉందా? ఎన్నికలకు ముందు మరో పహల్గామ్ ఉగ్రదాడి జరగబోతోందా?" అని దీదీ అనుమానం వ్యక్తం చేశారు. అంతేకాదు, బెంగాల్ ప్రజలను ఢిల్లీ లక్ష్యంగా చేసుకుంటే తగిన విధంగా బదులిస్తామని మమతా బెనర్జీ వార్నింగ్ ఇచ్చారు. 'కోల్‌కతాపై దాడిచేస్తామంటే భారతీయులుగా మేము సహించం, మౌనంగా ఉన్న మీకు (మోదీ) సిగ్గుగా అనిపించడం లేదా? వెంటనే ప్రధాని పదవికి రాజీనామా చేయాలి' అని దీదీ డిమాండ్ చేశారు.

దీనిపై బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ తీవ్రంగా స్పందించారు. "పహల్గామ్‌లో ఉగ్రవాదులు దారుణాన్ని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక స్క్రిప్ట్, బ్లూప్రింట్ అని పిలుస్తున్నారు! మైనార్టీ ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి, పాక్ ఉగ్రవాదుల చేతిలో అమాయక హిందువులు ప్రాణాలు కోల్పోయిన పహల్గామ్ దాడిని ఒక స్క్రిప్ట్ అని పిలిచే స్థాయికి టీఎంసీ దిగజారిపోయింది, ఆ పార్టీ హిందూ వ్యతిరేకి" అని ఆయన ఎక్స్ (ట్విట్టర్)లో పెట్టిన పోస్ట్‌లో పేర్కొన్నారు. గతేడాది ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ బైసరన్ లోయలో పర్యాటకులపై పాకిస్థాన్ ఉగ్రవాదులు కాల్పులకు తెగబడి మతం అడిగి మరీ 26 మంది అమాయకుల ప్రాణాలు తీశారు. దీనికి ప్రతీకారంగా భారత్ సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్, పీఓకేలోకి ప్రవేశించి ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసింది. దీంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య నాలుగు రోజుల పాటు సరిహద్దుల్లో సైనిక ఘర్షణలు చోటుచేసుకుని, ఉద్రిక్తతలు నెలకున్నాయి. చివరకు మే 10న ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో సాధారణ పరిస్థితి నెలకుని, ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయి.

## తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత,
# చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తాం

విస్తరణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. తన మనవడికి అక్కడే అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పిప్రి సభలో మాట్లాడారు. నిర్మల్, బోథ్ నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కు శంకుస్థాపన చేశారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు లేకపోయినా, రాజకీయాలకు అతీతంగా ప్రజా శ్రేయస్సు కోసమే అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. ఆదిలాబాద్ రైతాంగం చిరకాల స్వప్నమైన తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామని రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. అలాగే, ఆదిలాబాద్‌ను దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు భూసేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతోందని, తద్వారా స్థానిక యువతకు వేలాది ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. జిల్లా ప్రజల కలల ప్రాజెక్టు అయిన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు గురించి ముఖ్యమంత్రి కీలక అప్‌డేట్ ఇచ్చారు.

కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఇప్పటికే అనుమతులు సాధించామని, వీలైతే జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి శిలాఫలకం వేస్తామని ప్రకటించారు. దీనితో పాటు ఆదిలాబాద్‌లో ఒక యూనివర్సిటీ ఏర్పాటుకు భూసేకరణ పూర్తయిందని, త్వరలోనే దానికి కూడా శంకుస్థాపన చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ఏమేం కావాలో అంచనాలు సిద్ధంగా ఉన్నాయని, ప్రతి రెండు నెలలకోసారి జిల్లాకు వచ్చి పనుల పురోగతిని పర్యవేక్షిస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10,000 కోట్లతో అమలు చేస్తున్నట్లు గుర్తుచేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, ఇప్పటికే 5,400 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో వేశామని ధైర్యంగా చెప్పారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, తాము పాలకులం కాదు ప్రజల సేవకులమని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## బాసర ఆలయంలో మనవడికి అక్షరాభ్యాసం

మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఇక, ఈ పర్యటన సందర్భంగా బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు తదితరులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. తద్వారా బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ క్షేత్రాన్ని పునరుద్ధరించి, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి రూ. 225 కోట్లతో పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీలు నగేష్, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, దండే విఠల్, సి. అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, వెడ్మ బొజ్జు, ఇతర ప్రజాప్రతినిధులు, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దిక్కుమాలిన వైసీపీ మాత్రమే
# రాష్ట్రానికి ద్రోహం చేసింది

కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అమరావతి పేరు పలకడానికి కూడా ఇష్టం లేని కొందరు పిచ్చి ముదిరి 'మావిగన్' అంటూ కొత్త పేరుతో పిలుస్తున్నారని, వారి ఫ్రస్టేషన్ చూస్తుంటే జాలి వేస్తోందని ఎద్దేవా చేశారు.

### - రాష్ట్రానికి ద్రోహం చేసిన ఏకైక పార్టీ వైసీపీ

గత ప్రభుత్వ వైఖరిని దుయ్యబడుతూ, రాష్ట్రంపై పగ పట్టినట్లుగా వ్యవహరించారని చంద్రబాబు ఆరోపించారు. "బాబాయిని చంపి నా చేతిలో కత్తి పెట్టిన వాళ్లు ఎలాంటి రాజకీయమైనా చేస్తారు. అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే చూసి సహించలేక అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారు. ఫ్యాక్షనిస్టులు, ముఠా నాయకుల కంటే ఘోరంగా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నారు" అని మండిపడ్డారు. రాష్ట్రానికి రాజధాని అమరావతేనని పార్లమెంట్ చట్టబద్ధత కల్పించడంపై సీమ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, సభకు హాజరైన ప్రజలు 'జై అమరావతి' నినాదాలతో తమ మద్దతు తెలిపారని గుర్తుచేశారు.

### - పెట్టుబడులు వస్తుంటే ఓర్వలేకపోతున్నారు

గత పాలకులు రాష్ట్రంపై విద్వేషం చూపిస్తున్నారని, పెట్టుబడులు వస్తుంటే వారిని బెదిరించి తరిమేస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుంది. దేవాలయాలపై దాడులు చేసి, తిరుమల ప్రసాదం నాణ్యతను కల్తీ నెయ్యితో దెబ్బతీశారు. ఇలాంటి వారికి సహకరిస్తే ప్రజలందరికీ నష్టం జరుగుతుంది," అని హెచ్చరించారు. గత ప్రభుత్వం పెంచిన రూ.4,400 కోట్ల విద్యుత్ భారాన్ని కూడా కూటమి ప్రభుత్వమే భరిస్తోందని, తొలిసారి ట్రూ డౌన్ చేసిన ఘనత తమదేనని స్పష్టం చేశారు.

### - జలధారతో ప్రతీ ఎకరాకు నీరు

అంతకుముందు, 'జలధార' కార్యక్రమం కింద 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను, 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. నీరే సంపద అని, దాన్ని పొదుపుగా వాడితేనే సంపద సృష్టించగలమని అన్నారు. "పరిగెత్తే నీటిని నిలబెట్టాలి, నిలబడిన నీటిని జలాశయాల్లో నిల్వ చేయాలి.

నీరు-చెట్టు, పంట కుంటలు, డ్రిప్ ఇరిగేషన్ వంటి కార్యక్రమాలతో గతంలోనే నీటి సంరక్షణకు బాటలు వేశాం. 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు అందించి రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చాం. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు వ్యయం చేస్తూ దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నాం," అని వివరించారు.

### - పూర్వోదయతో సీమకు మహర్దశ

రాయలసీమ అభివృద్ధికి ఒక ప్రణాళికతో ముందుకెళ్తున్నామని, కేంద్రం ప్రవేశపెట్టిన 'పూర్వోదయ' పథకం ద్వారా రూ.30 వేల కోట్లు, పెట్టుబడుల ద్వారా మరో రూ.70 వేల కోట్లు సమీకరించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. "గడిచిన 21 నెలల్లో చేపట్టిన జలసంరక్షణ చర్యల వల్ల రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలాలు 1.92 మీటర్ల మేర పెరిగాయి.

ఒక్క అనంతపురం జిల్లాలోనే 2.2 మీటర్ల పెరుగుదల కనిపించింది. 20 వేలకు పైగా ఎండిన బోర్లలో నీళ్లు వచ్చాయి. రూ.96 కోట్ల విద్యుత్ ఆదా అయ్యింది" అని తెలిపారు. శ్రీశైలం నుంచి ఎత్తిపోతల ద్వారా నీరు తెచ్చి, పట్టిసీమ నీటిని కృష్ణా డెల్టాకు ఇచ్చి, ఆదా చేసిన నీటిని సీమకు తరలించామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, స్థానిక ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి, ఎంపీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తులం బంగారం హామీపై కీలక వ్యాఖ్యలు

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేయబోతున్నామన్నారు. తులం బంగారం హామీ కూడా త్వరలోనే అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తమ ఐదేళ్ల పదవీకాలం ముగిసేలోపు హామీలన్నీ అమలు చేస్తామన్నారు. ఆ తర్వాతే ప్రజల వద్దకు వెళ్లనున్నట్లు స్పష్టం చేశారు.తమ ఎన్నికల మేనిఫెస్టోలో 420 హామీలు లేవని అన్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కావాలనే ఆ నంబర్ చెప్పి ప్రజలను పక్కదారి పట్టించేలా ప్రయత్నిస్తోందని ఫైరయ్యారు. బీఆర్ఎస్?కు ప్రజలను ఏ రకంగా పక్కదారి పట్టించాలనే జిమ్మిక్కు బాగు తెలుసునని అన్నారు. తాము చాలా ప్రాక్టికల్‌గా ఉంటూ ప్రజలకు ఆచరణ యోగ్యమైన హామీలు, పథకాలు అమలు చేస్తామని చెప్పారు. కొంచెం ఆలస్యం అయినా ప్రజలకు ఇచ్చిన అన్నీ హామీలు వంద శాతం నెరవేర్చేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. ఇక సీఎం రేవంత్ రెడ్డికి సీనియర్ మంత్రులకు మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని అన్నారు. సీఎం కెప్టెన్?గా ముందుకు వెళ్తున్నారని కేబినెట్ మంత్రులంతా ముఖ్యమంత్రితో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్నామని చెప్పారు. పీసీసీ రేస్?లో శ్రీధర్ బాబు ఉన్నారని జరుగుతున్న ప్రచారంపైనా క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తున్నారని అన్నారు. తాము అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే అది తట్టుకోలేక ప్రతిపక్షాలు కాళ్లలో కట్టెలు పెట్టే ప్రయత్నం చేస్తోందని ఫైరయ్యారు. ఇది సరైంది కాదని శ్రీధర్ బాబు హితవు పలికారు.

## స్థానిక రైతులతో, వ్యవసాయ కూలీలతో ముఖాముఖి

అమలు తీరు, ఆధునిక సాగు విధానాల వల్ల కలుగుతున్న ప్రయోజనాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా, రిజర్వాయర్ పరిధిలో సాగునీటి అవసరాలు, అనుసరిస్తున్న విధానాలపై నీలం శ్రీనివాసరెడ్డి, లక్కు శ్యామల అనే రైతులతో సీఎం మాట్లాడారు. బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) ద్వారా కలుగుతున్న లాభాలను పరిమి చరణ్ కుమార్, పాపసాని ముని యుగంధర్‌లు ముఖ్యమంత్రికి వివరించారు. డ్రిప్ పరికరాలను ప్రభుత్వం తమకు 90 శాతం సబ్సిడీపై అందిస్తోందని వారు తెలిపారు. అలాగే, 'ప్రీమాన్ సూన్ డ్రై సోయింగ్' విధానం ద్వారా సాగు చేయడం వల్ల పెట్టుబడి ఖర్చులు గణనీయంగా తగ్గుతున్నాయని హరికృష్ణ, దేవి అనే రైతులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. పొలాల్లో అర్ధచంద్రాకార గుంతలు తవ్వడం ద్వారా నేల సారం పెరిగి మంచి ఫలితాలు వస్తున్నాయని నందిని, ప్రమీలమ్మ అనే మహిళా రైతులు ముఖ్యమంత్రికి వివరించారు. ఉపాధి హామీ, ప్రకృతి వ్యవసాయం వంటి పలు అంశాలపై కూడా సీఎం రైతులతో చర్చించారు.

## బంజారా నేతలతో కల్వకుంట్ల కవిత భేటీ

ఈ సందర్భంగా ఆమె వారిని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రివర్గంలో బంజారాలకు ప్రాతినిధ్యం లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆ సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయమని ఆమె పేర్కొన్నారు. తమ పార్టీలో బంజారాలకు తగిన ప్రాధాన్యత ఇస్తామని, వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రముఖుల నుంచి సలహాలు, సూచనలు కోరుతున్నామని కవిత అన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలనుకునే బంజారా యువతను, నేతలను తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కవిత పిలుపునిచ్చారు.

## అధికారం అంటే గొప్ప బాధ్యత

ఆదాయాన్ని సృష్టించి, ఆ సంపదను ప్రజలకే పంచడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నాడు పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నూటికి నూరు శాతం అమలు చేస్తామని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇచ్చారు.

## క్రిటికాలిటీని సాధించిన
## ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్

ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ సోమవారం క్రిటికాలిటీని సాధించింది. దేశీయ అణు కార్యక్రమం రెండో దశలో ఇది అత్యంత కీలకమైన ముందడుగు. ఈ చారిత్రక విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశానికి గర్వకారణమని, మన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు అభినందనలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ, "భారత పౌర అణు ప్రస్థానంలో ఇదొక చారిత్రక ఘట్టం. పూర్తిగా దేశీయంగా రూపొందించి, నిర్మించిన ఈ అడ్వాన్స్‌డ్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించడం మన శాస్త్రీయ సామర్థ్యానికి, ఇంజనీరింగ్ నైపుణ్యానికి నిదర్శనం" అని ప్రశంసించారు. ఈ రియాక్టర్ వినియోగించుకున్న ఇంధనం కంటే ఎక్కువ ఇంధనాన్ని ఉత్పత్తి చేయగలదని, ఇదే దీని ప్రత్యేకత అని ఆయన వివరించారు. ఈ విజయంతో దేశ అణు కార్యక్రమం మూడో దశకు మార్గం సుగమం అయిందని ప్రధాని పేర్కొన్నారు. మన దేశంలో అపారంగా ఉన్న థోరియం నిల్వలను సద్వినియోగం చేసుకోవడంలో ఇదొక నిర్ణయాత్మకమైన ముందడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ విజయం వెనుక ఉన్న శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల కృషిని కొనియాడుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పరిణామంతో అణు ఇంధన రంగంలో భారత్ స్వయం సమృద్ధి దిశగా మరో పెద్ద అడుగు వేసినట్లయింది.

## కాల్పుల విరమణకు ఇరాన్ షరతులు

అత్యంత కఠినమైన హెచ్చరిక జారీ చేశారు. బుధవారం తెల్లవారుజామున ఇరాన్ కాలమానం ప్రకారం లోపు హర్మూజ్ జలసంధిని చమురు రవాణా కోసం పూర్తిగా తెరవకపోతే, ఇరాన్‌లోని అన్ని ప్రధాన వంతెనలు , విద్యుత్ కేంద్రాలను పేల్చివేస్తానని బెదిరించారు. మంగళవారాన్ని ఆయన పవర్ ప్లాంట్ డే, బ్రిడ్జ్ డే గా అభివర్ణిస్తూ, ఇరాన్ ఎన్నడూ చూడని రీతిలో దాడులు ఉంటాయని హెచ్చరించారు.

### - 45 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదన

ట్రంప్ విధించిన గడువు సమీపిస్తున్న తరుణంలో, పాకిస్థాన్, ఈజిప్ట్ , తుర్కియే దేశాలు మధ్యవర్తులుగా రంగంలోకి దిగాయి. యుద్ధాన్ని నివారించేందుకు వీరు 45 రోజుల పాటు తాత్కాలిక కాల్పుల విరమణ పాటించాలని ఒక ముసాయిదా ప్రణాళికను ఇరు దేశాల ముందు ఉంచారు. ఈ 45 రోజుల సమయంలో అమెరికా, ఇరాన్ ప్రతినిధులు నేరుగా లేదా మధ్యవర్తుల ద్వారా చర్చలు జరిపి, యుద్ధానికి శాశ్వత ముగింపు పలికేలా ఒక సమగ్ర ఒప్పందానికి రావాలనేది ఈ ప్లాన్ ఉద్దేశ్యం.

### - హర్మూజ్ జలసంధిపై పట్టు

ప్రస్తుతానికి ఇరాన్ ఈ జలసంధి గుండా కేవలం కొన్ని ఎంపిక చేసిన దేశాల నౌకలను మాత్రమే అనుమతిస్తోంది. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాకు ఆటంకం కలుగుతోంది. అయితే, మధ్యవర్తుల ప్రతిపాదన ప్రకారం, యుద్ధం ముగిసేలోపు ఇరాన్ ఈ జలసంధిని పూర్తిగా తెరవాల్సి ఉంటుంది. దీనికి ప్రతిగా అమెరికా తన దాడులను నిలిపివేసి, శాంతి చర్చలకు మొగ్గు చూపాలని సూచించారు.

### - మధ్యవర్తులుగా పాకిస్థాన్ కీలక పాత్ర

ఈ చర్చల్లో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయన ఆదివారం రాత్రంతా అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, చర్చల ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీలతో ఫోన్లో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. అమెరికా పంపిన 15 అంశాల శాంతి ప్రణాళికను కూడా పాకిస్థాన్ ఇరాన్‌కు చేరవేసింది. అయితే, అమెరికా డిమాండ్లు చాలా కఠినంగా ఉన్నాయని ఇరాన్ ప్రాథమికంగా పెదవి విరిచింది.

### - ఇరాన్ ఆందోళనలు

ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ విదేశాంగ శాఖ స్పందిస్తూ.. అల్టిమేటంలు, యుద్ధ నేరాలకు పాల్పడతామనే బెదిరింపుల మధ్య చర్చలు జరపడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. గత కొద్ది రోజులుగా ఇజ్రాయెల్, అమెరికా జరిపిన దాడుల్లో ఇరాన్‌లోని యూనివర్సిటీలు, ఆసుపత్రులు, చమురు కేంద్రాలు దెబ్బతిన్నాయని, దీనికి పరిహారం చెల్లిస్తేనే జలసంధిని తెరుస్తామని కొందరు ఇరాన్ అధికారులు వాదిస్తున్నారు. అలాగే, గాజా లేదా లెబనాన్ తరహాలో పేరుకు కాల్పుల విరమణ ఉండి, అమెరికా ఎప్పుడు పడితే అప్పుడు దాడులు చేస్తుందనే భయం కూడా ఇరాన్‌లో నెలకొంది.

### - యుద్ధం వల్ల భారీ ప్రాణనష్టం

ఇప్పటివరకు జరిగిన అమెరికా-ఇజ్రాయెల్ , ఇరాన్ యుద్ధంలో ఇరాన్‌లో 2,000 మందికి పైగా మరణించారు. లెబనాన్‌లో 1,500 మంది, ఇరాక్ , గల్ఫ్ దేశాల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అమెరికా కూడా 13 మంది సైనికులను కోల్పోయింది. ట్రంప్ విధించిన గడువు లోపు మధ్యవర్తుల ప్రయత్నాలు సఫలమైతేనే ప్రపంచం మరో పెను విపత్తు నుంచి తప్పుకునే అవకాశం ఉంటుంది.

## బెంగళూరు నుంచి
# సికింద్రాబాద్‌కు ఊపిరితిత్తులు

ప్రతి సిగ్నల్ వద్ద ట్రాఫిక్‌ను నిలిపివేసి ఒక లైఫ్ లైన్ ను ఏర్పాటు చేశారు. కేవలం కొద్ది నిమిషాల వ్యవధిలోనే ఆ అమూల్యమైన అవయవాన్ని ఆస్పత్రికి చేర్చి, వైద్యులకు అప్పగించడంలో పోలీసులు ప్రాణదాతలుగా నిలిచారు.ఈ ఆపరేషన్‌లో రోడ్లపై ఉన్న వాహనదారులు ప్రదర్శించిన బాధ్యతాయుత ప్రవర్తన మరువలేనిది. అంబులెన్స్ శబ్దం వినగానే ట్రాఫిక్ పోలీసులు చేసిన విన్నపాన్ని మన్నించి, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పక్కకు తప్పుకుని దారి ఇచ్చారు. ఒక గుర్తు తెలియని వ్యక్తి ప్రాణాన్ని కాపాడేందుకు నగరం మొత్తం ఒక్క క్షణం ఆగిపోయి సహకరించడం, మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపించింది. ప్రతి సెకను ఆ రోగికి ఒక కొత్త ఆశను చిగురింపజేసింది. చివరికి, ఆ ఊపిరితిత్తులు క్షేమంగా కిమ్స్ ఆస్పత్రి చేరుకోవడంతో వైద్య బృందం వెంటనే శస్త్రచికిత్సను ప్రారంభించింది. బెంగళూరులో ఎవరో దాత అందించిన ఈ అమూల్యమైన కానుక, హైదరాబాద్‌లో మరో నిండు ప్రాణానికి ఊపిరి పోయనుంది. ఈ మొత్తం ప్రక్రియలో పాలుపంచుకున్న పోలీసులు, విమానాశ్రయ సిబ్బంది, సహకరించిన ప్రజలందరికీ వైద్యులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇది కేవలం అవయవ మార్పిడి మాత్రమే కాదు, మనందరిలో ఉన్న సామూహిక బాధ్యతకు దక్కిన విజయం అని సోషల్ మీడియాలో ప్రశంసలు లభిస్తున్నాయి.

## ఏప్రిల్ 10 నుంచి అసలైన ఎండలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎండాకాలం మొదలైన తర్వాత ఆకస్మిక వర్షాలు కురుస్తుండటం చూస్తూనే ఉన్నాం. అదే సమయంలో భానుడి భగభగలు కూడా నమోదు అవుతున్నాయి. వడగండ్ల వానలతోపాటు ఎండలు కూడా భారీగానే ఉంటున్నాయి. ఈ క్రమంలోనే పూర్తి స్థాయి వేసవి కాలం ఏప్రిల్ 10వ తేదీ నుంచి ప్రారంభం అవుతుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. గత కొన్ని రోజులుగా అక్కడక్కడా వర్షాలు కురిసి వాతావరణం కాస్త ప్రశాంతంగా ఉన్నప్పటికీ ఏప్రిల్ 10వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండిపోనున్నాయని హెచ్చరిస్తున్నారు. రానున్న 10 రోజుల్లో తెలంగాణలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 డిగ్రీల నుంచి 4 డిగ్రీలు అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలపై భానుడి ప్రతాపం మరింత ఎక్కువగా ఉండనున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లోని ప్రజలు ఎండల పట్ల అలర్ట్‌గా ఉండాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. మరీ ముఖ్యంగా సింగరేణి ప్రాంతాల్లో ఎండలు భీకరంగా ఉండనున్నాయని పేర్కొంటున్నారు. ఉష్ణోగ్రతలు కూడా 41 డిగ్రీల సెల్సియస్ నుంచి 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇక హైదరాబాద్‌లో కూడా భానుడి ప్రభావం అధికంగానే ఉండనున్నట్లు తెలిపారు. హీట్ ఐలాండ్ ప్రభావంతో హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల మార్కును చేరుకోనున్నట్లు అంచనా వేస్తున్నారు. తీవ్రమైన వేడి కారణంగా స్థానికంగా ఏర్పడే అల్పపీడన ద్రోణుల కారణంగా అక్కడక్కడా ఉరుములతో కూడిన వడగళ్ల వానలు కూడా కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే ఆ వర్షాలు కాస్త ఉపశమనాన్ని కలిగిస్తాయని భూమిలో వేడి పెరగడం వల్ల వర్షం పడిన తర్వాత మరింత ఉక్కపోత ఎక్కువయ్యే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. మరోవైపు ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉరుములు, మెరుపులతో గాలివాన బీభత్సం సృష్టించింది. కామారెడ్డి, ఆసిఫాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలకు రైతులకు చేతికొచ్చిన తీవ్ర నష్టం వాటిల్లింది. నేడు ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

## పోరుమామిళ్ల మండలంలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పోరుమామిళ్ల** భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోరుమామిళ్ల మండలం అంబెద్కర్ సర్కిల్ లో బీజేపీ జెండా ఎగురవేసి , భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న పాలనా , దేశ ప్రజల కోసం చేస్తున్న అభిరుద్ధి ,దేశం గర్వపడేలా అభిరుద్ధి చేస్తున్నారని కొనియాడటం జరిగింది . బద్వేల్ తాలూకా లో పెద్ద ఎత్తున అభిరుద్ధి , జాతీయ రహదారుల నిర్మాణం కోసం కేంద్రం సహాయ పడింది అని చెప్పడం జరిగింది . పార్టీ కార్యకర్తలు అందరు పార్టీ ఎదుగుదల కోసం శక్తిమేర పని చేయాలన్నారు . ఇందులో బీజేపీ సీనియర్ నాయకులూ పండరి , రమణాచారి , బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ , పోరుమామిళ్ల బీజేపీ అధ్యక్షుడు నాగేంద్ర , ప్రధాన కార్యదర్శి దుల్ల శ్రీనివాసులు రెడ్డి , ఉండేలా శ్రీనివాసులు రెడ్డి , ఫణి రావు శర్మ , రవీంద్ర రెడ్డి ,కాశం గురయ్యా ,సాయి కుమార్ ,భరత్ , తమ్మిశెట్టి రమణ , బ్రహ్మయ్య , పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు , కార్యకర్తలు పాల్గొన్నారు .

## ఏపీలో తప్పని డోలీ మోతలు

**పోలవరం** పోలవరం జిల్లా రంపచోడవరం ఏజెన్సీలోని తడికోట గ్రామంలో చెట్టుపై నుండి పడి గిరిజనుడు చోళ్ల చిన్న రెడ్డి (20) తీవ్రంగా గాయపడ్డాడు. కదలలేని స్థితిలో ఉన్న చిన్న రెడ్డిని ఆసుపత్రికి తరలించేందుకు డోలి కట్టి ఐదు కిలోమీటర్లు గిరిజనులు మోసుకెళ్లారు. మధ్యలో ఏడు చోట్ల వాగులను అతి కష్టం మీద దాటి, 108 సిబ్బంది సహాయంతో అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కంపు కొడుతున్న బాత్ రూమ్లు

**- మట్టిలో విద్యార్థులకు భోజనాలు**

**- ఎమ్మెల్యే కు షాకిచ్చిన జడ్పీ స్కూల్ తనిఖీలు**

**కడప** ఆకస్మిక తనిఖీ చేసి షాక్ ఇవ్వాలనుకున్న టీడీపీ ఎమ్మెల్యే మాధవి రెడ్డి కి రివర్స్ లో షాక్ తాకింది. కడప నగరం ముతరాసుపల్లి జడ్పీ స్కూల్ ఎమ్మెల్యే మాధవి రెడ్డి ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. బాత్రూమ్స్ చూసి ముక్కుమూసుకొని బయటకొచ్చారు. మండుటెండలో మట్టిలో పిల్లలకు భోజన ఏర్పాట్లు చూసి అవాక్కు అయ్యారు . ప్రతి రోజూ భోజనం బాగా వుండడంలేదని విద్యార్థులు మాధవి కి చెప్పారు.

## షార్ట్ ఫిలిం తీసేందుకు
# వెళ్లి ముగ్గురు యువకులు మృతి

**కడప** ప్రమాదవశాత్తు నదిలో మునిగి ముగ్గురు యువకులు మృతిచెందారుఏ. ఇన్స్టాగ్రామ్ ద్వారా పరిచయమై, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలకు చెందిన 8 మంది యువకులు "ఫ్రంట్లైన్ ప్రెస్" పేరిట షార్ట్ ఫిలిమ్స్ చిత్రీకరిస్తున్నారు.

కడప జిల్లా వల్లూరు మండలం పుష్పగిరి గ్రామ పరిధిలో ఉన్న పెన్నా నది వద్ద షార్ట్ ఫిలిం చిత్రీకరించేందుకు వెళ్లి, ప్రమాదవశాత్తు నీటిలో హరిబాబు(25), హర్షవర్ధన్(22), కృష్ణచైతన్య(20) మునిగిపోయారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, గాలింపు చర్యలు చేయగా హరిబాబు, హర్షవర్ధన్ మృతదేహాలు లభించాయి. కృష్ణ చైతన్య మృతదేహం కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## అత్యుత్తమ క్రీడా వేదికగా గచ్చిబౌలి స్టేడియం

**హైదరాబాద్** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ హబ్ బోర్డు మీటింగ్ నిర్వహించారు. క్రీడా మౌలిక సదుపాయాలపై చర్చించారు. సీఎం మాట్లాడుతూ గచ్చిబౌలి స్టేడియాన్ని ప్రపంచ అత్యుత్తమ క్రీడా వేదికగా తీర్చిదిద్దాలన్నది నా ఆలోచన. జూన్ 2న స్టేడియం డెవలప్మెంట్ కార్యక్రమానికి శంకుస్థాపన చేస్తామని అన్నారు. గచ్చిబైలి ఈ స్టేడియం లో హెలిప్యాడ్ తో సహా అన్ని ప్రపంచ స్థాయి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. స్టేడియం అభివృద్ధి పైన బోర్డు కు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో కొణిదెల ఉపాసన, కావ్యమారన్, సంజీవ్ గోయెంకా, సి.శశిధర్ , జయేష్ రంజన్, స్పోర్ట్స్ ఎండి సోనీ బాలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం

**హైదరాబాద్** బంజారాహిల్స్ రోడ్డునెంబర్-12లోని కళింగ కల్చరల్ సెంటర్లో ఏర్పాటుచేసిన జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శనను నగర సోషలైట్ పల్లవి ఠాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇక్కడ చేనేతకారులు ప్రదర్శించిన వస్త్ర ఉత్పత్తులను ఆమె తిలకిస్తూ, చేనేతకారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలివిడిగా తిరిగారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ.. ఈ నెల 12వ తేదీ వరకు కొనసాగే ప్రదర్శనలో దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేతకారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్లూమ్ చీరలు, డ్రెస్ మెటీ రియల్ వంటి 74 వేల రకాల వస్త్ర ఉత్పత్తులు అందుబాటులో ఉంచారని వివరించారు.

# లాకప్‌డెత్ కేసులో 9 మంది పోలీసులకు ఉరిశిక్ష

- మదురై కోర్టు సంచలన తీర్పు
- అమాయకులను లాకప్ లో కొట్టి చంపిన పోలీసులు
- అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ పోలీసులు
- లాకప్ లో తీవ్రంగా కొట్టి చంపారని నిర్ధారణ



మదురై (ప్రశ్న న్యూస్) తమిళనాడుకు చెందిన తండ్రీకొడుకల లాకప్‌డెత్ కేసులో మదురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. 2020 నాటి ఈ కేసులో 9 మంది పోలీసులకు మదురై జిల్లా కోర్టు సోమవారం ఉరిశిక్ష విధించింది. అత్యంత క్రూరత్వం, అధికార దుర్వినియోగంతో కూడిన అరుదైన వాటిలోకెల్లా అరుదైన నేరం'గా ధర్మాసనం వ్యాఖ్యానించింది. తమిళనాడులోని సాతాంకుళానికి చెందిన వ్యాపారి జయరాజ్ అతడి కుమారుడు బెన్నిక్స్ పోలీసులు కస్టడీలో ఉండగా చనిపోయారు. లాకప్‌లో పోలీసులు చిత్రహింసలకు గురిచేయడం వల్లే ఈ ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్టు నిర్ధారించింది. ఆరు సంవత్సరాల పాటు కొనసాగిన విచారణలో తొలుత అడిషినల్ జిల్లా సెషన్స్ జడ్జ్ ముతుకుమారన్ 9 మంది పోలీసులను దోషులుగా నిర్ధారించారు.కస్టడీలో జరిగిన హింస ముందుగా ప్లాన్ చేసుకుని, దానిని రాత్రంతా కొనసాగించారని, అందువల్ల గరిష్ఠ శిక్ష విధించవచ్చన్న సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) వాదనలను కోర్టు అంగీకరించింది. దోషులుగా తేలిన వారిలో ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీధర్, సబ్-ఇన్‌స్పెక్టర్లు పి. రఘు గణేష్, కె. బాలకృష్ణన్, హెడ్ కానిస్టేబుళ్లు ఎస్. మురుగన్, సమదురై, కానిస్టేబుళ్లు ఎం. ముత్తురాజ్, ఎస్. చెల్లదురై, థామస్ ఫ్రాన్సిస్, వేలుముత్తులు పదో నిందితుడైన స్పెషల్ సబ్-ఇన్‌స్పెక్టర్ పాల్దురై విచారణ కొనసాగుతున్న సమయంలో కోవిడ్-19తో మరణించారు. ఈ కేసు, 2020లో దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. కోవిడ్-19 లాక్‌డౌన్ నిబంధనలను ఉల్లంఘించి తమ మొబైల్ షాపు తెరిచారనే ఆరోపణలపై జయరాజ్, బెన్నిక్స్‌లను 2020 జూన్ 19న అరెస్టు చేశారు. సాతంకుళం పోలీస్ స్టేషన్ వారిని చిత్రహింసలకు గురిచేశారని, ఈ క్రమంలో వారికి తీవ్ర గాయాలైయ్యాయని, బలమైన దెబ్బలు, అధిక రక్తస్రావం కూడా జరిగినట్టు దర్యాప్తులో తేలింది. జూన్ 22న తండ్రి, 23న కొడుకు కోవిల్‌పట్టి సబ్-జైల్లో ఉండగానే మృతిచెందారు. విచారణ ప్రకారం దాడి తర్వాత అధికారులు సాక్ష్యాలను మాయం చేయడానికి ప్రయత్నించారు. బాధితులతోనే రక్తాన్ని వారే శుభ్రం చేయించారని, రక్తపు మరకలున్న బట్టలను పారవేశారని, నేరాన్ని కప్పిపుచ్చడానికి ఒక తప్పుడు కేసు నమోదు చేశారని ఆరోపణలు ఉన్నాయి. మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్‌కు సమర్పించిన సీబీఐ నివేదికలో లాకప్ గోడలు, టాయిలెట్, ఎస్‌హెచ్‌ఓ గది, లాఠీల నుంచి సేకరించిన రక్త నమూనాలు బాధితుల డీఎన్‌ఏలతో సరిపోలాయని, ఫోరెన్సిక్ పరీక్షల్లో తేలింది. జూన్ 19న రాత్రి 7:30 గంటల ప్రాంతంలో కామరాజర్ చౌక్ వద్ద జయరాజ్‌ను అదుపులోకి తీసుకున్నారని, తన తండ్రిని నిర్బంధించారని తెలుసుకున్న బెన్నిక్స్ స్టేషన్‌కు వచ్చాడని నివేదిక పేర్కొంది. తన తండ్రిని పోలీసులు కొట్టడంతో బెన్నిక్స్ పోలీసులను ప్రశ్నించడంతో దీంతో అతడ్ని అరెస్ట్ చేసి టార్చర్ చేశారు.

## నరసరావుపేటలో లారీ బీభత్సం

- డివైడర్‌ను ఢీకొని బోల్తా పడ్డ సిమెంట్ లారీ





**నరసరావుపేట:**పట్టణంలోని చిలకలూరిపేట రోడ్డు ఫ్లైఓవర్ సమీపంలో సోమవారం భారీ ప్రమాదం తప్పింది. సిమెంట్ లోడుతో వెళ్తున్న ఒక లారీ నియంత్రణ కోల్పోయి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో లారీ ఒక్కసారిగా రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు లారీ డ్రైవర్ సురక్షితంగా ఉన్నారు.

### ఉప్పగుంట పల్లెలో వెలుగు చూసిన

## చారిత్రక సంపద

- 17వ శతాబ్దం నాటి చాముండి విగ్రహం వెలుగులోకి...



**కడప** మైదుకూరు మండలం ఉప్పగుంటపల్లె లో దశరథ రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి పొలాల్లో నాగులపుట్ట వద్ద పెద్దిరెడ్డి శివశంకర్ రెడ్డి నీటితో శుభ్రం చేస్తుండగా 17వ శతాబ్దం నాటి చాముండి విగ్రహం బయలు పడి,వెలుగులోకి వచ్చినట్టు రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ మీడియాకు తెలిపారు.చండ, ముండ అనే ఇద్దరు రాక్షసులను తన ఖడ్గంతో సంహరించడంతో ఆమెకు చాముండి (చాముండేశ్వరి) అను పేరు వచ్చిందని చెప్పారు. ఈమె పార్వతీదేవి ఉగ్ర అవతారమని,నవ్వమాతృకలలో ఒకరిని, ప్రత్యేకమని తెలిపారు. శిల్ప వర్ణన.....ఈ విగ్రహంలో చాముండేశ్వరి దేవి సుఖాసనములో (ఒక కాలు ఆసనముపై పరుండబెట్టి మరియొక కాలు సుఖంగా క్రిందికి విడవడం) కూర్చొని ఉందని చెప్పారు. కుడికాలు క్రింద ఒక తల, ఎడమ కాలు కింద రెండు తలలు (ముండా అనే రాక్షసుని) ఉన్నాయన్నారు. తలపై కిరీటం, కళ్ళు పెద్దవిగా, ముక్కునొక్కుపోయినట్లుగా, చెవులకు పెద్దపెద్ద లోలాకులు ధరించి ఉందని వివరించారు. మెడలో కంటె,శేరు ధరించినట్లు, స్థనాలను ప్రస్ఫుటంగా శిల్పీకరించారు. ఉదరం బక్క చిక్కినట్లుగా, (సింహ మధ్యమం) సన్నని నడుంఅద్భుతంగా చెక్కారన్నారు. ఉదరం నుంచి పిక్కల వరకు అర్ధచంద్రాకృతిలో ఉన్న వస్త్రాలను ధరించినట్లుందని తెలిపారు. కుడివైపు పై చేతిలో ఢమరుకం కింది చేతిలో ఖడ్గం, ఎడమ వైపు కింది చేతితో రాక్షసుని తల కేశాలను పట్టుకున్నట్లుగా, పై చేయి లో త్రిశూలం పట్టుకున్నట్లుగా చూపరులను ఆకర్షించే విధంగా చిత్రీకరించారన్నారు. చేతులలో కేయురాలు, ముంజేతి వలయాలు ఉన్నాయని చెప్పారు. స్థానిక ఆచారాలు.... నెల్లూరు జిల్లాలోని పెంచలకోన లక్ష్మీనరసింహస్వామి తిరుణాల మరుసటి దినం పౌర్ణమి రోజున ఉప్పగుంటపల్లె మొలకల (కుంపటిలో సొద్దులు ,జొన్నలు, ఉలవల విత్తనాలు మొలకెత్తడం) పండుగ జరపడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు.ఇక్కడ చాముండి దేవత ఉందని మాకు తెలియదని గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. **స్థానిక కథ :** పెద్దిరెడ్డి అబ్బిరెడ్డి ఇంట్లో తిరుమల రామయ్య యాదవ్ పాలేరుగా పనిచేసే వారన్నారు. ఇతనికి ఒక రోజు పెంచలకోనల లక్ష్మీనరసింహస్వామి ఒళ్ళులోకి రావటంతో అబ్బిరెడ్డి ఇంట్లో దేవుని మూల లో ఇసుకను ఏర్పాటు చేశాక ఆ ఇసుకలో స్వామి పాదాలు పడ్డాయని గ్రామస్తులు కథలుగా చెబుతున్నారని రచయిత వివరించారు. ఆ పాదాల కొలతలను తీసుకొని తయారుచేసిన పాదుకలు ఇప్పటికీ ఉండడం గమనార్హమని వివరించారు. వీటిని ఇప్పటికీ ఉప్పగుంటపల్లె మొలకల తిరుణాలకు తీసుకురావడం ఆనవాయితీగా వస్తుందని వెల్లడించారు.

### ప్రొద్దుటూరు అగస్త్యేశ్వరాలయం

## వేద పాఠశాలలో...హైడ్రామా..



**కడప బ్యూరో** కడప జిల్లా పొద్దుటూరు లోని అగస్త్యేశ్వర స్వామి ఆలయ వేద పాఠశాల వేదికగా తీవ్ర ఉద్రిక్తత నెలకొన్నది.. అక్కడికి విచారణ నిమిత్తముట్టిన అధికారులకు ఆలయ కమిటీకి తీవ్రవాదం జరిగినది.అధికారులను నిలదీసిన చైర్మన్.. అవినీతిపై విచారణకు వచ్చిన అధికారులను ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి మరియు కమిటీ సభ్యులు ప్రశ్నించారు.సస్పెన్షన్ వేటు ఎక్కడ అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోకుండా విచారణలు ఏంటని చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు..?తప్పు చేసిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని అధికారులతో చైర్మన్, సభ్యులు వాగ్వాదం చేశారు..పోలీసు బందోబస్తు మధ్య అవినీతి విచారణ కొనసాగుతోంది..విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారంటూ పాలకమండలి సభ్యుల ఆందోళన వ్యక్తం చేశారు..చైర్మన్ వర్గీయుల నిలదీతతో వేద పాఠశాల వద్ద నెలకొన్న అశాంతి నెలకొంది..

## మార్కెట్లోకి 5 కేజీల గ్యాస్ సిలిండర్..!!




**కడప బ్యూరో** గ్యాస్ సిలిండర్ అంటే ఇప్పటివరకు 14.2 కిలోల ఇంట్లో వాడే సిలిండర్, హోటల్స్, రెస్టారెంట్ల లాంటి వ్యాపారాలకు వాడే 19 కిలోల సిలిండర్ గురించి మనందరికీ తెలుసు...!! అయితే ఇప్పుడు 5 కిలోల సిలిండర్లు కూడా అందుబాటులోకి వచ్చేశాయి. ఈ మేరకు అన్ని గ్యాస్ కంపెనీలు 5 కేజీల సిలిండర్‌ను ప్రవేశపెట్టాయి. ఇటీవల గ్యాస్ సరఫరాలో అంతరాయం కలిగిన క్రమంలో కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఇండేన్, భారత్ గ్యాస్, హెచ్ పీ గ్యాస్ కంపెనీలన్నీ ఈ చిన్న సిలిండర్లను మార్కెట్లోకి తెచ్చాయి. అద్దెఇళ్లల్లో ఉంటున్న విద్యార్థులు, ఉద్యోగులు, వలస కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుంది. దీని వివరాలు ఏంటో ఇప్పుడు చూద్దాం. అడ్రస్ అవసరం లేదు ఇప్పటివరకు గ్యాస్ కనెక్షన్ తీసుకోవాలంటే అడ్రస్ ప్రూఫ్ అవసరమయ్యేది. అలాగే అప్లికేషన్ ఫారంలు పూర్తి చేయాల్సి వచ్చేది. అయితే 5 కిలోల గ్యాస్ సిలిండర్ తీసుకోవాలంటే ఎలాంటి అడ్రస్ ప్రూఫ్ సమర్పించాల్సిన అవసరమే లేదు. కేవలం ఏదైనా గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుంది. మీ సమీపంలోని ఏ గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి అయినా అప్పటికప్పుడు దీనిని తీసుకుని వెళ్లవచ్చు. గ్యాస్ సిలిండర్ రీఫిల్లింగ్‌కు ముందే బుక్ చేసుకుంటే ఇంటికి రావడానికి సమయం పడుతుంది. అదే ఈ చిన్న సిలిండర్‌ను మీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి లేదా సమీపంలోని దుకాణాల్లో సులువుగా రీఫిల్లింగ్ చేసుకోవచ్చు. తక్కువ ధరకే..!! ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఛోటు పేరుతో 5 కేజీల సిలిండర్ లాంచ్ చేసింది. పెట్రోల్ పంపుల్, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లు, ఇండేన్ పంపిణీదారుల వద్ద దీనిని కొనుగోలు చేయవచ్చు. ఏ నగరంలో అయినా దీనిని వినియోగించుకోవచ్చు. ఇక భారత్ గ్యాస్ మినీ సిలిండర్ అయితే మీ ఇంటి వద్దకే వచ్చేస్తుంది. 1800224344 నెంబర్‌కు కాల్ చేస్తే రెండు గంటల్లోనే మీ ఇంటికి డెలివరీ చేస్తారు . అయితే రూ.25 డెలివరీ ఛార్జీ కట్టాల్సి ఉంటుంది. ఇక హెచ్ పీ గ్యాస్ అప్పు పేరుతో 5 కేజీ ల సిలిండర్ ప్రవేశపెట్టింది. పెట్రోల్ బంక్‌లు, విక్రయ కేంద్రాలు, కిరాణా దుకాణాల్లో దీనిని పొందవచ్చు.

## ఘనంగా బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవం

**బ్రహ్మంగారిమఠం** భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బ్రహ్మం సాగర్ రహదారిలో భారతీయ జనతా పతాకావిష్కరణ ను మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. భారతీయ జనతా పార్టీ అది పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందన్నారు. అందరినీ కలుపుకొని బిజెపి అని అన్నారు బిజెపి కార్యకర్తల పార్టీ అని కార్యకర్తల త్యాగాల వాళ్ళని పార్టీ ఈరోజు ఈ స్థాయికి వచ్చిందన్నారు కార్యక్రమంలో పోలు అంకిరెడ్డి సుధాకర్ రమణ బ్రహ్మయ్య పూజారి నరసింహలు తదితరులు పాల్గొన్నారు

### డ్రగ్ రహిత రాష్ట్రం లక్ష్యంగా

## దండి 2.ఓ పేరుతో సైకిల్ యాత్ర

**తిరుపతి** డ్రగ్ రహిత రాష్ట్రం లక్ష్యంగా దండి 2.ఓ పేరుతో సైకిల్ యాత్ర ప్రారంభం అయింది. వైబ్రంట్స్ ఆఫ్ కలాం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర నిర్వహించారు. తిరుపతి నుంచి విశాఖ వరకు 13 ఉమ్మడి జిల్లాల్లో సైకిల్ యాత్ర సాగునుంది. తిరుపతి ఎస్వీయు ఆడిటోరియం నుంచి సైకిల్ యాత్ర ప్రారంభమయింది. యువతతో పాటు ఆయా ప్రాంతాల్లో సైకిల్ యాత్రలో ఈగల్ టీం సభ్యులుపాల్గొన్నారు. యాత్రలో భాగంగా 25 విశ్వవిద్యాలయాలు, కళాశాలలో అవగాహన సదస్సులను నిర్వహిస్తారు. తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ సుబ్బరాయుడు జెండా ఊపి సైకిల్ యాత్రను ప్రారంభించారు.

### జగ్గయ్య పేట - నందిగామ

## విజయవాడ మార్గంలో బస్సుల రద్దీ తీవ్రం



**ఎన్టీఆర్ జిల్లా** జగ్గయ్య పేట, నందిగామ నుండి విజయవాడకు వచ్చే బస్సుల్లో తీవ్ర రద్దీ నెలకొంది. ముఖ్యంగా జగ్గయ్యపేట ? విజయవాడ సర్వీసుల్లో ప్రయాణికులు అధిక సంఖ్యలో రావడంతో బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. నందిగామలో బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి...ప్రభుత్వం అమలు చేస్తున్న "శ్రీశక్తి పథకం" కారణంగా మహిళలు పెద్ద ఎత్తున బస్సుల ద్వారా ప్రయాణిస్తున్నారు. ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు మహిళలు బారులు తీరడంతో బస్సుల్లో నిలబడే స్థలం కూడా లేకుండా పోతుంది.అయితే, పెరిగిన రద్దీకి అనుగుణంగా సరిపడా బస్సులను ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారుతోంది.ఇక ఎండాకాలం కావడంతో వేడి తీవ్రత పెరిగి, బస్సుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి రావడం వల్ల మహిళలు, వృద్ధులు, చిన్నారులు అల్లాడుతున్నారు....తక్షణమే అదనపు బస్సులను నడపాలని, ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## వన్ వే విధానాన్ని పరిశీలించిన సీపీ

**హైదరాబాద్** కేబీఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రయోగాత్మకంగా చేపట్టిన వన్ వే విధానాన్ని పోలీసు కమిషపనర్ వీసీ సజ్జనార్ సోమవారం పరిశీలించారు. కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ నుంచి బసవతారకం ఆసుపత్రి, అగ్రసేన్ జంక్షన్, ఫిలిం నగర్, రోడ్ నంబర్ 45 మీదుగా జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వరకు వాహనాల రాకపోకలను పర్యవేక్షించారు.

## బంజారా ప్రముఖులతో కవిత భేటి

**హైదరాబాద్** బంజారా ప్రముఖులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భేటీ అయ్యారు. కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుపై, బంజారా సమాజ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమాలోచనలు నిర్వహించారు.హైదరాబాద్ లోని రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ నివాసానికి వెళ్లి కవిత మర్యాదపూర్వకంగా కలిసారు. ఆయనతో పాటు పలువురు బంజారా ప్రముఖులతో సమావేశమయ్యారుబాసర

### మొక్కజొన్న రైతులను ఆదుకోవాలంటూ

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన



**విజయవాడ** మొక్కజొన్న రైతులను ఆదుకోవాలంటూ ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ వద్ద వైకాపా నేతలు ఆందోళనకు దిగారు. మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, రైతులతో కలిసి పీజీఆర్ఎస్ లో వినతిపత్రం అందించారు. మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గం పరిధిలోని మొక్కజొన్న రైతులను తక్షణమే ఆదుకోవాలి. మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి. నందిగామ పరిధిలో ఉన్న రెండు డిస్టిలరీలకు స్థానిక రైతుల నుంచి పంటను కొనుగోలు చేయించాలి. ప్రభుత్వం రైతుల నుంచి మొక్కజొన్నను కొని డిస్టిలరీకు అందించాలి. ప్రభుత్వం వెంటనే నందిగామ నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా పరిగణించాలి. పంట చేతికొచ్చినప్పటికీ రైతుల నుంచి మొక్కజొన్న కొనడం లేదు. దళారులను ప్రోత్సహించడం కోసమే రైతుల నుంచి పంటను కొనడం లేదు. నందిగామలోని రెండు డిస్టిలరీలకు మొక్కజొన్నను కొనుగోలు చేయించాలి. లేని పక్షంలో రైతుల తరపున పోరాటం చేస్తామని అన్నారు.

### ట్రాన్స్ ఫర్ ఆఫ్ ప్రాపర్టీ టాక్స్ వసూళ్లలో

## ఆలస్యాలు

- కుంటు పడుతున్న అభివృద్ధి

**సికింద్రాబాద్** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ట్రాన్స్ ఫర్ ఆఫ్ ప్రాపర్టీ టాక్స్ వసూళ్లలో జరుగుతున్న నిరంతర ఆలస్యాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సభ్యురాలు భానుక నర్మద అన్నారు. . బోర్డుకు చట్టబద్ధంగా రావలసిన ఆదాయం సమయానికి అందకపోవడం వల్ల అభివృద్ధి పనులు మరియు ప్రజా సేవలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని అన్నారు.మధ్యవర్తిత్వ వ్యవస్థ కారణంగా ఏర్పడుతున్న ఈ ఆలస్యాలు అనవసరమైనవి మాత్రమే కాకుండా, కంటోన్మెంట్ బోర్డు ఆర్థిక స్వతంత్రతను దెబ్బతీస్తున్నాయి. ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలంటే, బోర్డు ఆర్థికంగా బలపడడం అత్యవసరమని అన్నారు. అసెంబ్లీ లో ఎమ్మెల్యే శ్రీగణేష్ కి మాట్లాడేందుకు 4 సార్లు అవకాశం వచ్చినా కంటోన్మెంట్ టీపీటీ ు బకాయిల విషయం లేవనెత్తకపోవడం దురదృష్టకరం. అంతే కాకుండా ఇప్పటి వరకు కంటోన్మెంట్ కు బకాయిలు ఉన్న సుమారు 100 కోట్ల రూపాయలు తక్షణమే ఛెల్లించె విధంగా క్రృషి ఛేయాలి. ప్రతిసారి అడుక్కోవడమే గాని రాష్ట్ర ప్రభుత్వం స్వతహాగా చెల్లించిన దాఖలాలు లేవు. టీపీటీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ద్వారా నేరుగా వసూలు చేయుటకు తక్షణ నిర్ణయం తీసుకోవాలని నేను బలంగా డిమాండ్ చేస్తున్నాను.ప్రజల అభివృద్ధి, పారదర్శక పరిపాలన, మరియు వేగవంతమైన సేవల కోసం ఈ నిర్ణయం అత్యంత కీలకం. ఆలస్యం ఇక అస్సలు సహించమని ఆమె అన్నారు.

# రవీంద్రభారతిలో డబిల్‌పురం పరశురాంకు 'దళితరత్న' అవార్డు

- 18 ఏళ్ల అకుంఠిత దీక్షకు లభించిన గుర్తింపు
- జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ సుదర్శన్ బాబు, ఎన్.వై. అశోక్, తిప్పారపు లక్ష్మణ్ ల సమక్షంలో అవార్డు అందుకున్న పరశురాం
- ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఆయన చూపిన చొరవకు ఈ అవార్డు ఒక మకుటం



మేడ్చల్(ప్రశ్న న్యూస్) అణగారిన వర్గాల ఆశాజ్యోతి, బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా జిహెచ్ఎంసి పరిధిలోని మేడ్చల్ సర్కిల్ కార్యాలయం పరిధిలో గల కిష్టాపూర్ గ్రామానికి చెందిన డబిల్‌పురం పరశురాం ప్రతిష్ఠాత్మకమైన 'దళితరత్న' అవార్డును అందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం, మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రదానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.

**18 ఏళ్ల అకుంఠిత దీక్షకు లభించిన గుర్తింపు..**

గత 18 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ, ఏ రాజకీయ పార్టీ కండువా కప్పుకోకుండా జాతి ప్రయోజనాలే లక్ష్యంగా పని చేస్తున్న మేడ్చల్ జిల్లా యువసేన అధ్యక్షుడు డబిల్‌పురం పరశురాంకు దళితరత్న పురస్కారం లభించింది. గతంలో గ్రామ ఉపాధ్యక్షుడిగా, మేడ్చల్ మండల యువసేన అధ్యక్షుడిగా, మేడ్చల్ మండల అధ్యక్షుడిగా 8 ఏళ్ల పాటు విశేష సేవలు అందించిన పరశురాం, ప్రస్తుతం జిల్లా యువసేన అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఆయన చూపిన చొరవకు ఈ అవార్డు ఒక మకుటంగా నిలిచింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ సుదర్శన్ బాబు, ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై. అశోక్, ఎంఆర్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మరియు మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ సమక్షంలో ఈ అవార్డును అందుకున్నారు. అనంతరం డబిల్‌పురం పరశురాం మాట్లాడుతూ సమాజ సేవలో, ముఖ్యంగా అణగారిన వర్గాల హక్కుల పోరాటంలో అలుపెరగని కృషి చేసినందుకు గాను తమకు ఈ గౌరవం దక్కడం పట్ల అవార్డు గ్రహీతలు సంతోషం వ్యక్తం చేశారు.

# జన్మదిన వేడుకల సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు

- ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేసిన ఎస్పీ మహేష్ బి గీతే



వేములవాడ (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే తన పుట్టిన రోజు సందర్భంగా సోమవారం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్,ట్రాఫిక్ ఎస్ఐ రాజు హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, పూజారులు ఎస్పీకి ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. జిల్లాలో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, శాంతిభద్రతలు మరింత బలోపేతం కావాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఎస్పీ మహేష్ బి. గీతే పేర్కొన్నారు.

# సాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం నీటి భద్రత, సాగునీటి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి నియోజకవర్గ రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జలవనరుల శాఖ ద్వారా చేపట్టిన నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత అనే ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ఈరోజు శ్రీకాళహస్తి మండలంలోని సురవారి పల్లె గ్రామంలో ఘనంగా ప్రారంభించడం జరిగింది. ముఖ్యమంత్రి అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఈ రాష్ట్రస్థాయి కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా, మన నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆర్డీవో, ఇరిగేషన్ శాఖాధికారులతో కలిసి ఈ బృహత్తర కార్యాచరణను ప్రారంభించాను. ఈ ఏప్రిల్ 6 నుండి జూలై 14, 2026 వరకు 100 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం మన చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ మరియు భూగర్భ జల మట్టాలను పెంచడమే. కేవలం ప్రణాళికలకే పరిమితం కాకుండా, ప్రతి గ్రామంలోనూ నీటి వనరులను కాపాడుకుంటూ, సాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపిస్తూ, మన నియోజకవర్గాన్ని సుభిక్షం చేసే దిశగా అడుగులు వేస్తున్నాం. రైతన్నలకు అన్ని విధాలా అండగా ఉంటూ, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. అని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ఇటు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతాపరెడ్డీ..నీవొక రాజకీయ అజ్ఞానివి

- బందుకు సహకరించని ప్రైవేటు, ప్రభుత్వ, వాణిజ్య సంస్థలు
- గతం గుర్తుకు తెచ్చుకో...పదవులు, డబ్బు శాశ్వతం కాదు
- హరీష్ రావు బండారం బయటపెడతా అంటివి ఏమైంది.?
- పిసిసి అధికార ప్రతినిధి నాయిని యాదగిరి విమర్శ



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) ప్రతాప్ రెడ్డి.. నీవొక రాజకీయ అజ్ఞానివి అంటూ పిసిసి అధికార ప్రతినిధి నాయిని యాదగిరి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం కోసం ఎన్ని పార్టీలు మారతావు.? హరీష్ రావు బండారం బయటపెడతా అంటివి మరి ఏమైంది.? నువ్వు కేసీఆర్ కు ఎంతకు అమ్ముడుపోయావు అంటూ నిలదీశారు. ప్రతాప్ రెడ్డి ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీ భూస్థాపితం అవుతుందని, టిడిపిలో కొనసాగగా ఆ పార్టీని కనుమరుగు చేసి కాంగ్రెస్ లో చేరినట్లు గుర్తు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోగా, అధికార కాంక్షతో కెసిఆర్ పంచన చేరి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కెసిఆర్ ను ఓడించమని హరీష్ రావు చెప్పినట్లు ప్రకటించి కోట మైసమ్మ వద్ద ప్రమాణానికి సిద్ధం కాగా, ప్రస్తుతం ఆయనతోనే జట్టు కట్టి ప్రజలను మోసగిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే టికెట్ హామీతో ఆ పార్టీలో కొనసాగుతుండగా, టికెట్ ఇవ్వకుంటే.? ఏ పార్టీలో చేరతావని ప్రశ్నించారు. నీ జీవితమంతా మోసాల మయం కాగా, దశాబ్దాల క్రితం నీ బ్రతుకు, జీవితాన్ని గుర్తుకు తెచ్చుకోవాలని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో పోటీ చేస్తే ఆర్థికంగా నష్టపోవడం సహజం కాగా, మరి పోటీ చేసిన ప్రతిసారి రూ కోట్లు కూడబెడుతున్న కిటికేదో చెప్పాలని కోరారు.

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తన కార్పొరేషన్ పదవిని తృణప్రాయంగా వదిలి నీ వెంట రాగా, బిఆర్ఎస్ గూటికి చేరి మమ్మల్నశీదరినీ నట్టేట ముంచినట్లు చెప్పారు. డిసిసి అధ్యక్షులు అంక్షా రెడ్డి ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుత పద్ధతుల్లో కెసిఆర్ క్యాంపు ఆఫీసులో సీఎం ఫోటో పెట్టగా, నువ్వు ఏ హోదాలో దానిని తొలగించావో? చెప్పాలని డిమాండ్ చేశారు. నీ వ్యవహారం చూస్తుంటే దివంగత ఎమ్మెల్యే సంజీవరావుతో కొనసాగించిన సాహిన్త్యమే కనిపిస్తోందని, త్వరలోనే కెసిఆర్, హరీష్ రావు లను నట్టేట ముంచడం ఖాయమని ఎద్దేవా చేశారు. చిన్న వయస్సులోనే పరిపక్వత నేతగా ఆంక్షా రెడ్డి ఎదుగుతున్న తీరును బిఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోలేక పోతుశీడగా, మాట్లాడే భాష, పద్ధతి మార్చుకోవాలని, నీ కలలు కళ్ళలు కాక తప్పవని చెప్పారు. ప్రజల సొమ్ముతో కేసీఆర్ జల్సాలు చేస్తుండగా, ఆయన క్యాంపు కార్యాలయానికి వస్తే నీకు నొప్పి ఏమిటని ప్రశ్నించారు. ఆయన వస్తే నీ ఆటలు సాగవని, అందుకే ఆయన బయటకు రాకుండా చేస్తున్నట్లు అన్నారు. సమస్యలను కెసిఆర్ దృష్టికి తీసుకెళ్దాం అనుకుంటున్న ముంపు బాధితులు, గజ్వేల్ ప్రజలు ఎక్కడికి వెళ్లాలని, ప్రతిపక్ష నేతగా సకల సదుపాయాలు పొందుతున్న కేసీఆర్ బయటకి రావాలని కోరగా, ప్రతాప్ రెడ్డి లాంటి అజ్ఞానుల ఉడత ఊపులకు కాంగ్రెస్ నేతలు భయపడరని విమర్శించారు. బిఆర్ఎస్ బందు విఫలం కాగా, ఉదయం10 గంటలకే వ్యాపార, వాణిజ్య సంస్థలు తెరిచినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యా రంగానికి నూతన దిశ చూపుతున్న శిక్షకుడు డా.యాసీన్ అన్వర్ బాషా

- డా. యాసీన్ అన్వర్ బాషా అంటే ఒక వ్యక్తి కాదు... ఒక స్ఫూర్తి
- ఒక విజన్ ఉన్న విద్యావేత్త
- ఒక ఆలోచనల ఆర్కిటెక్ట్
- ఒక మీడియా మాస్టర్‌మైండ్
- ఒక నిరంతర మార్పు ప్రయాణం

(సుందర్ కల్లూరి- ప్రశ్న న్యూస్, స్టేట్ బ్యూరో )



సమాజాన్ని అర్థం చేసుకుని కమ్యూనికేషన్ ద్వారా మార్పు తీసుకువచ్చే చైతన్య శక్తి ఆయనది. నవతరానికి ఒక గురువు మాత్రమే కాదు, భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే శిల్పి కూడా. పరిశోధకుడిగా లోతైన ఆలోచనలు, శిక్షకుడిగా ప్రేరణాత్మక బోధన, నాయకుడిగా మార్పు దిశగా అడుగులు, ఈ మూడు లక్షణాలు ఆయన వ్యక్తిత్వాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయి. విద్య, మీడియా, సామాజిక అభివృద్ధి రంగాలు, ఒక్కొక్కటి వేర్వేరు ప్రపంచాల్లా కనిపించినా వాటిని ఒకే దారిలో నడిపిస్తూ సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచిన వ్యక్తి డా. యాసీన్ అన్వర్ బాషా.. దాదాపు రెండున్నర దశాబ్దాలకుపైగా ఉన్న అనుభవంతో ఆయన సాధించిన ప్రతిష్ఠ, ప్రభావం, సేవలు ఇవన్నీ కలిసి ఆయనను ఒక సాధారణ వ్యక్తి నుంచి అసాధారణ వ్యక్తిగా నిలబెట్టాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని కంభం ప్రాంతంలో పుట్టి, అక్కడి నుంచే తన ప్రయాణాన్ని ప్రారంభించిన యాసీన్ అన్వర్ బాషా, తన కృషి, పట్టుదలతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన మేధావిగా ఎదిగారు. విద్యపై ఆయనకు ఉన్న అభిరుచి, సమాజంపై ఉన్న బాధ్యతా భావం ఆయనను ఎప్పటికప్పుడు కొత్త మార్గాలు వెతుక్కునేలా చేసింది.

**విద్యలో మార్పు కోసం పోరాడిన మార్గదర్శి..**



ప్రాథమిక విద్యార్థుల అభ్యాస నాణ్యతను మెరుగుపర్చడం అనేది ఒక పెద్ద సవాలు. కానీ ఈ సవాలును అవకాశంగా మార్చుకున్నాడు డా. యాసీన్ అన్వర్ బాషా. పాఠ్యపద్ధతుల ఆధారంగా రూపొందించిన విద్యా చిత్రాలు, ఉపాధ్యాయుల సామర్థ్య వికాసంపై ఆయన చేసిన కృషి విద్యారంగంలో ఒక కొత్త దిశను చూపించాయి. విద్యను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా, విజువల్ లెర్నింగ్ ద్వారా పిల్లల్లో ఆసక్తి పెంచే ప్రయత్నం ఆయన ప్రత్యేకత.

**మీడియా రంగంలో ముద్ర వేసిన నిపుణుడు..**

వార్త, ఆంధ్రజ్యోతి, ఈనాడు, ూదీచీఆంధ్రజ్యోతి వంటి ప్రముఖ మీడియా సంస్థల్లో జర్నలిస్టుగా, సీనియర్ ప్రొడ్యూసర్‌గా పనిచేసిన అనుభవం, ఆయనకు మీడియా లోతులను అర్థం చేసుకునే శక్తిని ఇచ్చింది. విజువల్ స్టోరీటెల్లింగ్‌లో ఆయన నైపుణ్యం, వార్తను ప్రజల మనసుల్లో నిలిచేలా చెప్పగల సామర్థ్యం, ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టాయి.

**సామాజిక మార్పు కోసం కమ్యూనికేషన్ ఆయుధం..**

సోషల్ అండ్ బిహేవియర్ చేంజ్ కమ్యూనికేషన్ (ఎస్బీసీసీ ) రంగంలో ఆయన చేసిన కృషి విశేషం. యూనిసెఫ్ విద్యా ప్రాజెక్టుల్లో రాష్ట్ర స్థాయి ప్రోగ్రామ్ మేనేజర్‌గా పనిచేస్తూ ఉపాధ్యాయ శిక్షణ, పాఠ్య విధానాల రూపకల్పన, విద్యా డాక్యుమెంటరీల నిర్మాణంలో ఆయన చూపిన ప్రతిభ సమాజంలో స్థిరమైన మార్పుకు దోహదపడింది.

**అకడమిక్ రంగంలో ఆదర్శప్రాయ గురువు..**

జర్నలిజం ు మాస్ కమ్యూనికేషన్‌లో పీహెచ్‌డీ థీసిస్ సమర్పించడం ద్వారా అకడమిక్ రంగంలో తన ప్రావీణ్యాన్ని చాటుకున్న ఆయన, హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుండి కమ్యూనికేషన్‌లో మాస్టర్స్ డిగ్రీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలో సోషల్ వర్క్‌లో డిగ్రీ సాధించడం ద్వారా తన విద్యా పునాది మరింత బలపరచుకున్నారు.

అయితే ఆయన ప్రతిభ అక్కడితో ఆగలేదు. లోయోలా అకాడమీ, కె.ఎల్. యూనివర్సిటీ వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో అధ్యాపకుడిగా సేవలందిస్తూ, కేవలం బోధనకే పరిమితం



కాకుండా సిలబస్ రూపకల్పనలో, ఆధునిక విద్యా విధానాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. విద్యార్థులలో ప్రాయోగిక జ్ఞానాన్ని పెంపొందించే విధంగా ఆయన రూపొందించిన బోధనా విధానాలు, అకడమిక్ వ్యవస్థలో నూతన మార్పులకు నాంది పలికాయి. ఈ విధంగా డా.యాసీన్ అన్వర్ బాషా విద్యను ఒక



సాధనంగా కాకుండా, సమాజ నిర్మాణానికి ఉపయోగపడే శక్తిగా మలిచిన అరుదైన విద్యావేత్తగా నిలిచారు.

**బహుముఖ ప్రతిభ, ఒకే వ్యక్తిలో ఎన్నో శక్తులు..**

జర్నలిజం, కమ్యూనికేషన్, సోషల్ వర్క్ రంగాలను సమన్వయం చేసిన ఆయన విద్యార్హతలు, పరిశోధనలపై ఆసక్తి, శిక్షణలో నైపుణ్యం, ఇవన్నీ కలిసి ఆయనను ఒక బహుముఖ ప్రతిభాశాలిగా నిలబెట్టాయి. పీహెచ్‌డీ స్థాయి పరిశోధనతో ఆయన అకడమిక్ ప్రపంచంలో తన స్థాయిని మరింత పెంచుకున్నారు.

**స్ఫూర్తిదాయక ప్రయాణం - భవిష్యత్తుకు దారి..**

డా. యాసీన్ అన్వర్ బాషా ప్రయాణం ఒక వ్యక్తి కృషి ఎంత దూరం తీసుకెళ్తుందో చూపించే ఉదాహరణ. విద్య, మీడియా, సమాజం. ఈ మూడు రంగాల్లో సమానంగా ముద్ర వేసిన ఆయన, నిజంగా ఒక మార్పు నాయకుడు. "విద్య ద్వారా మార్పు, మీడియా ద్వారా ప్రభావం, కమ్యూనికేషన్ ద్వారా సమాజ నిర్మాణం" ఈ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టిన వ్యక్తి డా. యాసీన్ అన్వర్ బాషా. ఇలాంటి మహనీయులు సమాజానికి దిక్సూచిలు. ఆయన చూపిన మార్గం అనేక మందికి ప్రేరణగా నిలుస్తోంది ఇంకా నిలుస్తూనే ఉంటుంది.

# జూబ్లీనగర్ కవల ఆడపిల్లల హత్య కేసు ఛేదన

- కన్నతండ్రితో సహా నలుగురు నిందితుల అరెస్ట్

**కరీంనగర్** కరీంనగర్ సొంత బిడ్డలనే కాలయముడిలా మారి బావిలో ముంచి చంపిన దారుణ ఘటనలో కన్నతండ్రితో పాటు అతనికి సహకరించిన కుటుంబ సభ్యులను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆస్తిపై మక్కువతో, ఆడపిల్లలనే వివక్షతో ఈ దారుణానికి ఒడిగట్టినట్లు విచారణలో వెల్లడైంది. ఘటన నేపథ్యం:కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్ నివాసి కచ్చు శ్రీశైలంప్రతిమ మెడికల్ కాలేజీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. 2020లో మౌనికతో ఇతనికి వివాహం కాగా, 2022లో వీరికి కవల ఆడపిల్లలు గీతంశి, గీతన్విక జన్మించారు. అయితే మొదటి నుండి మగపిల్లవాడు కావాలని కోరుకున్న శ్రీశైలంకు, ఆడపిల్లలు పుట్టడం ఇష్టం లేదు. సుమారు 2 కోట్ల విలువైన ఆస్తి ఆడపిల్లల పెళ్ళిళ్లకే సరిపోతుందని భావించిన శ్రీశైలం, తన తల్లిదండ్రులు అశోక్, లావణ్య మరియు తమ్ముడు రాకేష్‌తో కలిసి పిల్లలను అడ్డు తొలగించుకోవాలని పథకం వేశాడు. పథకం ప్రకారం హత్య:ఏప్రిల్ 3న, పథకం ప్రకారం నిందితుడు శ్రీశైలం తన భార్యను ఇంట్లోనే ఉండమని చెప్పి, బలవంతంగా ఇద్దరు కుమార్తెలను మోటార్ సైకిల్‌పై పొలం వద్దకు తీసుకెళ్లాడు. చుట్టుపక్కల ఎవరూ లేని సమయం చూసి, నలుగురు నిందితులు ముందుగా అనుకున్న ఒప్పందం ప్రకారం, శ్రీశైలం ఇద్దరు చిన్నారులను వ్యవసాయ బావిలోకి తోసివేశాడు. నీటిలో మునిగిపోతున్న గీతంశి ప్రాణాల కోసం కొట్టుమిట్టాడుతుండగా, తనే బావిలోకి దిగి ఆమెను నీటిలో ముంచి ఊపిరాడకుండా చేసి చంపేశాడు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు, పిల్లలను కాపాడబోతున్నట్లుగా నటిస్తూ కేకలు



వేశాడు. **విచారణ మరియు అరెస్ట్:**నిందితుడి ప్రవర్తనపై అనుమానం వచ్చిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితులు గోపాల్‌పూర్‌లో తలదాచుకున్నట్లు గుర్తించారు. ఆదివారం నిందితులను అదుపులోకి తీసుకోగా, వారు తమ నేరాన్ని అంగీకరించారు.

# సిరిసిల్లలో ఈట్ రైట్ వాకథాన్




సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆరోగ్య అవగాహన పై ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష ఆధ్వర్యంలో ఈట్ రైట్ వాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుంచి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చెందిన వైద్య, నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ కళాశాలల విద్యార్థులతో కలిసి 'ఈట్ రైట్ వాకథాన్' నిర్వహించారు. పోషకాహారం పై రూపొందించిన పోస్టర్లతో ర్యాలీ తీశారు.

## పర్యావరణ పరిరక్షణలో సంతోష్ కుమార్ కు ప్రతిష్టాత్మక "గ్లోబల్ గ్రీన్ ఐకాన్" పురస్కారం హార్షణీయం

- తెలంగాణ కు గర్వకారణం -సంతోష్ కుమార్ కు గ్లోబల్ గుర్తింపు

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా నేత, నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ : అనుముల భాస్కర్



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)మాజీ రాజ్యసభ సభ్యులు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రూపకర్త జోగినిపల్లి సంతోష్ కుమార్ కు ప్రతిష్టాత్మక గ్లోబల్ గ్రీన్ ఐకాన్ పురస్కారం లభించడం పట్ల బోయినిపల్లి మండలం,నీలోజిపల్లి గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు అనుముల భాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణను లక్ష్యంగా చేసుకొని దేశవ్యాప్తంగా ఆయన చేపట్టిన గ్రీన్ కార్యక్రమాలు, చెట్ల నాటకం, పర్యావరణ అవగాహన కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తున్నాయని ఆయన కొనియాడారు. ఈ కృషికి గుర్తింపుగా అంతర్జాతీయ స్థాయిలో ఈ అవార్డు రావడం నిజంగా గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును ఏప్రిల్ 17న బ్రిటన్ పార్లమెంట్‌లోని హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో ప్రదానం చేయనున్నారని తెలిపారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి, ముఖ్యంగా యువతకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. భవిష్యత్తులో కూడా సంతోష్ కుమార్ మరింతగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను విస్తరించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ప్రజావాణికి 95 ఫిర్యాదులు

**సత్వరమే పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశశీ**



నిజామాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఆర్మూర్ ఏ.సీ.పీ వెంకటేశ్వర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

### మండల స్థాయి సభలను విజయవంతం చేయాలి : కలెక్టర్

ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 16వ తేదీన జరిగే మండల స్థాయి సభలు విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ నెల 2న నిర్వహించిన గ్రామ సభలు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యాయని, అదే స్ఫూర్తితో మండల స్థాయి సభలను కూడా సమర్ధవంతంగా జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎర్రోళ్ల విజయశ్రీనివాస్‌కు 'దళితరత్న' పురస్కారం

**ఘనంగా సన్మానించిన వివిధ పార్టీల నాయకులు**



నిబద్ధత గల వ్యక్తులకు ఇటువంటి పురస్కారాలు లభించడం గర్వకారణం : తుడుం రమేష్ బాబు

మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) భారత మాజీ ఉపప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, మేడ్చల్ మార్కెట్ డైరెక్టర్ ఎర్రోళ్ల విజయశ్రీనివాస్ ప్రతిష్ఠాత్మకమైన 'దళితరత్న' అవార్డును అందుకున్నారు. సమాజ సేవలో ఆయన అందిస్తున్న విశేష కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా విజయశ్రీనివాస్ ఈ అవార్డును గెలుచుకున్న సందర్భంగా, ఎమ్మార్పీఎస్ నాయకుడు తుడుం రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆయన నివాసంలో సోమవారం శాలువ కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తుడుం రమేష్ బాబు మాట్లాడుతూ విజయశ్రీనివాస్ వంటి నిబద్ధత గల వ్యక్తులకు ఇటువంటి పురస్కారాలు లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తూ, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నతమైన అవార్డులతో పాటు పదవులను అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం దళితరత్న అవార్డు గ్రహీత ఎర్రోళ్ల విజయశ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డు తన గుర్తింపుతో పాటు తన బాధ్యతను మరింత పెంచిందని, నిరంతరం ప్రజల సేవలో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొంట యాదయ్య, తొంట సుధాకర్, తొంట నరేందర్, దమ్మన్నగారి ప్రభాకర్, కె. శేషిధర్ రెడ్డిలు పాల్గొన్నారు.

# సహార డబ్బులు పేదల రక్తపు ముద్దలు

**- సహార ఇండియా కంపెనీ ఖాతాలో జమ చేసిన డబ్బులను తక్షణమే బాధితులకు చెల్లించాలన్న జేఏసీ నాయకులు**

దర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు సహారా బాధితులతో ధర్నా కార్యక్రమం నిర్వహించి ధర్పల్లి మండలం తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సంబేటి సుమన్ మాట్లాడుతూ నిరుపేదలను టార్గెట్ చేసి అధిక మొత్తాలను ఆశగా చూపి దేశంలో సహార కంపెనీ లో డబ్బులు జమ చేయించుకొని తిరిగి ఇవ్వకుండా సహారా కంపెనీ కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూ ప్రజల జీవితంలో చీకటి నింపిందన్నారు. పేదల రక్తపు మాంసం ముద్దలతో సంపాదించిన డబ్బులు సహారా ఇండియా కంపెనీ ముంచిందన్నారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడే నాన్ బ్యాంకింగ్,బ్యాంకింగ్ రంగంపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ నిఘా లేకపోవడమే సహార పరిస్థితి ఈ విధంగా తయారైందని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఖాతాదారులు పోరాటాలు చేస్తున్న ప్రభుత్వానికి చలనం లేకపోవడం శోచనీయమన్నారు. ప్రతి పార్లమెంటు సమావేశంలో ఎంపీలు ఖాతాదారుల డబ్బుల్ని తిరిగి ఇయ్యాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడం తప్ప మరొకటి కాదన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ కో కన్వీనర్ చెలిమెల నరసయ్య మాట్లాడుతూ కూలి నాలి చేసుకొని భవిష్యత్తులో పనికొస్తాయని కొండంత ఆశతో సహారా కంపెనీలో పొదుపు చేసుకుంటే ఆ డబ్బులు దిక్కుమొక్కు లేకుండా పోయాయని అన్నారు. పేదల ప్రభుత్వమని నరేంద్ర మోడీ చెప్పున్నప్పటికీ పేదలకు అన్యాయం చేస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. పేదల వైపు కాకుండా బడా పెట్టుబడిదారుల కు అనుకూలంగా విధానాలు తీసుకొస్తూ వాళ్ళ జేబులు నింపుతున్నారని అన్నారు. సహారా ఇండియా బాధితుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి బాలయ్య మాట్లాడుతూ గత పార్లమెంటు ఎన్నికల్లో నరేంద్ర మోడీ అమిత్ షా ప్రతి బహిరంగ సభలో మేము అధికారంలోకి రాగానే ప్రతి ఖాతాదారునికి పైసా మునగకుండా చెల్లిస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాల కాలం గడుస్తున్న సహార సమస్యను పరిష్కారం మార్గం వైపు అడుగులు వేస్తున్నట్టు దాఖలు లేవు దేశంలో 13 కోట్ల ఖాతాదారుల మూడు లక్షల కోట్లకు పైగా సహారా సంస్థలో ఉండిపోయాయి. సి ఆర్ సి ఎస్ పోర్టల్ ద్వారా 2023 ఇస్తామని అమిత్ షా ప్రకటిస్తే నాలుగు కోట్ల మంది ఖాతాదారులు ఆన్లైన్ లో అప్లై చేసుకుంటే కేవలం 40 లక్షల మందికి పదివేల కోట్లు మాత్రమే చెల్లిస్తూ కాలయాపన చేస్తున్నారనీ అన్నారు. ఎన్నో ఆశలతో పొదుపు చేసుకున్నరు భవిష్యత్తులో పిల్లల పెళ్లిలకు, చదువుకు, గృహ నిర్మాణ లకు వైద్యం కు వస్తాయని కొండంత ఆశతో సహారా కంపెనీలో డిపాజిట్ చేస్తే ఆశలన్నీ అడియాశలు గా మిగిలిపోయాయనీ అన్నారు. పేదల ప్రభుత్వమని నిత్యం ఉపన్యాసాలు దంచే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 13 కోట్ల ఖాతాదారుల సమస్య కంటికి కనబడతలేదని అడుగుతున్నాము ఇప్పటికీ దేశంలో పదివేల పైగా ఖాతాదారులు మరణించారు. ఎంతోమంది అనారోగ్యాలకు గురవుతున్నారనీ అన్నారు. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి, ఖాతాదారుల డబ్బులు ఖాతాదారులకి ఇవ్వాలని గత ఐదు సంవత్సరాలు నుంచి పోరాటం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయం. ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ మాట్లాడుతూ సహార సంస్థలు నిత్యం కూలి నాలు చేసుకునే వారే ఎక్కువ ఖాతాదారులు ఉన్నారని వాళ్ళ డబ్బులే పెట్టుబడిదారులు ఎగ్గొడుతున్నారని ఈ ప్రభుత్వాలు ధనిక వర్గాలకే కుడిగం చేస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా వారి డబ్బులు వారికి చెల్లించి వాళ్ళ జీవితంలో వెలుగులు నింపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ 13 పార్టీ మండల నాయకులు నర్సాగౌడ్, లక్ష్మణ్, బోన్ల నరసయ్య జేఏసీ నాయకులు కిరణ్ గౌడ్, రాజేశ్వర్, ఫయాస్, సిద్దేశ్వర్ ఖాతాదారులు పాల్గొన్నారు.




# నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా (వరల్డ్ హెల్త్ డే)

## 'సమగ్ర ఆరోగ్యం' (వన్ హెల్త్) లక్ష్యం: పర్యావరణ పరిరక్షణతోనే సంపూర్ణ ఆరోగ్యం

## ఆయుర్వేద ఔషధ మొక్కలే మార్గదర్శకం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

పరిచయం: ప్రతి సంవత్సరం ఏప్రిల్ ఏడవ తేదీన ప్రపంచవ్యాప్తంగా 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' జరుపుకుంటాం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజును నిర్వహిస్తారు. ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ "ఆరోగ్యం కోసం ఏకమవుదాం. విజ్ఞాన శాస్త్రానికి అండగా నిలుద్దాం" (టుగెదర్ ఫర్ హెల్త్. స్టాండ్ విత్ సైన్స్) అనే ఇతివృత్తంతో ముందుకు వచ్చింది. ఈ విధానం ఆరోగ్యానికి సంబంధించి విజ్ఞాన శాస్త్ర ఆధారిత వాస్తవాలను, శాస్త్రీయ అన్వేషణలను విశ్వసించవలసిన అవసరాన్ని నొక్కి చెబుతుంది. దీనికి అనుబంధంగా, ఆధునిక ఆరోగ్య సవాళ్లను ఎదుర్కోవడానికి 'సమగ్ర ఆరోగ్యం' (వన్ హెల్త్) అనే భావన అత్యంత కీలకంగా మారింది. మనుషుల ఆరోగ్యం మాత్రమే కాకుండా.. జంతువులు, మొక్కలు, జీవవైవిధ్యం, పర్యావరణం ఇవన్నీ ఆరోగ్యంగా ఉన్నప్పుడే మానవాళి మనుగడ సురక్షితంగా ఉంటుందని దీని అర్థం. మనం పీల్చే గాలి, తాగే నీరు, పెంచే మొక్కలు అన్నీ మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి.

పర్యావరణ పరిరక్షణ మరియు ఆరోగ్యానికి ఉన్న సంబంధం: పర్యావరణం మరియు ఆరోగ్యానికి విడదీయరాని సంబంధం ఉంది. మనం తినే ఆహారం, పీల్చే గాలి, తాగే నీరు అన్నీ పర్యావరణం నుండే పొందుతున్నాం. పర్యావరణం కలుషితమైతే, మన ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. పర్యావరణ పరిరక్షణ ద్వారానే మనం స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారాన్ని పొందగలుగుతాం. ఇది మన రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు అనేక వ్యాధుల నుండి మనల్ని కాపాడుతుంది.

దుష్ప్రభావాలు లేని వైద్యం – ఆయుర్వేదం: నేటి కాలంలో రసాయనాలు, కృత్రిమ ఆహార పదార్థాలు మరియు కాలుష్యం కారణంగా మానవుడు రకరకాల వ్యాధుల బారిన పడుతున్నాడు. ఆధునిక వైద్యంలో వాడే కొన్ని రసాయన మందులు తాత్కాలికంగా ఉపశమనం కలిగించినప్పటికీ, దీర్ఘకాలికంగా వాటి వల్ల అనేక దుష్ప్రభావాలు కలిగే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో, దుష్ప్రభావాలు లేని, సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే సాధనంగా ఆయుర్వేదం మరియు ఔషధ మొక్కల ప్రాముఖ్యత పెరుగుతోంది.

ఆయుర్వేదం అంటే కేవలం మందులు తీసుకోవడం మాత్రమే కాదు, ఇది ఒక జీవన విధానం. సరైన ఆహారం, వ్యాయామం, మరియు ప్రకృతితో అనుసంధానం ద్వారా రోగాలను నివారించడం మరియు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఇందులో ప్రధాన అంశాలు. ఔషధ మొక్కల వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. అవి మన శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి మరియు రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

ఔషధ మొక్కల విశిష్టత – సంపూర్ణ ఉదాహరణలతో: మన చుట్టూ ఉన్న అనేక మొక్కలు అపారమైన ఔషధ గుణాలను కలిగి ఉన్నాయి. కొన్ని ముఖ్యమైన ఔషధ మొక్కల గురించి మరియు వాటి విశిష్టత గురించి తెలుసుకుందాం:




- **ఏకబిల్వం:** శివునికి అత్యంత ప్రీతిపాత్రమైన ఈ మొక్కను 'బిల్వ పత్రం' అని కూడా అంటారు. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో మరియు మధుమేహాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. దీని ఆకులను పరగడుపున తింటే రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి.
- **సరస్వతి:** ఈ మొక్కను 'జ్ఞాపకశక్తి' పెంచే మొక్కగా పిలుస్తారు. ఇది మెదడు పనితీరును మెరుగుపరచడంలో, జ్ఞాపకశక్తిని పెంచడంలో మరియు ఏకాగ్రతను పెంచడంలో సహాయపడుతుంది. మానసిక ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలను తగ్గించడంలో కూడా ఇది ఉపయోగపడుతుంది.
- **చేదు ఆకు (బిట్టర్ లీఫ్):** ఈ మొక్క ఆకులు చేదుగా ఉన్నా, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇది మధుమేహాన్ని నియంత్రించడంలో, రక్తపోటును తగ్గించడంలో మరియు కాలేయం పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీని ఆకులను కూరగా వండుకుని తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

ఆలయాల్లో ఔషధ మొక్కల నాటడం – ఒక కొత్త కోణం: ఆలయాలు కేవలం భక్తి కేంద్రాలు మాత్రమే కాదు, అవి ప్రకృతి మరియు జీవవైవిధ్యానికి నిలయాలు.

ఆలయ ప్రాంగణాలలో ఔషధ మొక్కలను నాటడం ద్వారా మనం అనేక ప్రయోజనాలను పొందవచ్చు. ఇది పర్యావరణాన్ని కాపాడటంతో పాటు, ప్రజలలో ఔషధ మొక్కల పట్ల అవగాహన పెంచుతుంది.

ముగింపు: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని గుర్తుంచుకోవాలి. పర్యావరణాన్ని కాపాడుకుంటూ, ఆయుర్వేద ఔషధ మొక్కలను నాటి వాటిని రక్షించుకోవడం ద్వారా మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించగలుగుతాం. ఇది కేవలం ఈ రోజుకు మాత్రమే పరిమితం కాకుండా, నిరంతర ప్రక్రియగా మారాలి. మన పర్యావరణాన్ని కాపాడుకుంటే, అది మనల్ని కాపాడుతుంది.



- సింహాచలం లక్ష్మణస్వామి
ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,
ప్రకృతి ప్రేమికులు, పరంపర వైద్యులు. సెల్ నెంబర్: 9908289830

# అక్రమ మొరం తవ్వకాలపై సీసీయస్ మెరుపుదాడి

**- వాహనాలు స్వాధీనం, వెల్లడించిన నిజామాబాద్ పోలీస్ కమీషనర్**



నిజామాబాద్ (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఐపిఎస్ ఆదేశాల మేరకు సీసీయస్, ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో సీసీయస్ సిబ్బంది అక్రమ మొరం తవ్వకాలపై మెరుపుదాడి నిర్వహించారు. నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలుగుట్ట వెనుక భాగంలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అక్రమ తవ్వకాలకు ఉపయోగిస్తున్న 3 టిప్పర్లు, 2 జెసిబి యంత్రాలు, 1 ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను తదుపరి చర్యల కోసం నందిపేట్ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు అధికారులు తెలిపారు. అక్రమ తవ్వకాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని పోలీస్ కమీషనర్ హెచ్చరించారు.



### తమిళ టీవీ నటి సుభాషిణి

# ఆత్మహత్య..

## వీడియో కాల్ వాగ్వాదమే కారణమా?

బుల్లితెర నటి సుభాషిణి (36) ఆత్మహత్య ఘటన చెన్నైలో కలకలం సృష్టించింది. భర్తతో వీడియో కాల్‌లో మాట్లాడుతున్న సమయంలో జరిగిన వాగ్వాదం ఈ దారుణానికి దారితీసినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. చెన్నై పోరూరులోని ఒక ప్రైవేట్ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న సుభాషిణి, ఉరివేసుకుని ప్రాణాలు విడిచింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. శ్రీలంకకు చెందిన సుభాషిణి, తన భర్త పిప్పిన్‌తో కలిసి బెంగళూరులో ఉండేది. అయితే వృత్తిరీత్యా షూటింగ్‌ల కోసం చెన్నైలోని పోరూరులో ఒంటరిగా ఉంటోంది. ప్రముఖ టీవీ సీరియల్ 'కయల్' ద్వారా ఆమె మంచి గుర్తింపు పొందింది. సోషల్ మీడియాలో, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు భారీ ఫాలోయింగ్ ఉంది.

పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం, నిన్న రాత్రి భర్తతో వీడియో కాల్‌లో మాట్లాడుతున్నప్పుడు ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత మనస్థాపానికి గురైన ఆమె ఈ విపరీత నిర్ణయం తీసుకున్నట్లు అనుమానిస్తున్నారు. కుటుంబ సమస్యల కారణంగానే ఆమె గత కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నారని, అదే ఆత్మహత్యకు ప్రేరేపించి ఉండవచ్చని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం పోరూర్ పోలీసులు కేసు నమోదు చేసి, ఆ వీడియో కాల్ లో జరిగిన సంభాషణలు, ఇతర కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ హఠాత్పరిణామంతో ఆమె అభిమానులు, తోటి నటీనటులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

# భయపెట్టే భవిష్యత్తును చూస్తారు



'ఈ రోజుల్లో మనం ప్రతిదీ గూగుల్, చాట్ జీపీటీని అడుగుతున్నాం. బంధాలు, భావోద్వేగాలు, ఆరోగ్యం ఇలా అన్నింటికీ ఫోన్ మీదే ఆధారపడుతున్నాం. అసలు ఇంటర్నెట్ సమాచారం సరైనదేనా? ఇద్దరి మధ్య జరిగేది వారిద్దరికే తెలుస్తుంది కానీ, గూగుల్‌కీ, చాట్ జీపీటీకి తెలుస్తుందా? ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే, 2040లో ఎలా ఉంటుంది? మనుషుల కంటే మిషన్స్ మీద నమ్మకం పెరుగుతుంది. ఎవరి పెళ్లి ఎవరితో అవ్వాలో కూడా మిషన్స్ చెబుతాయి. అలాంటి పరిస్థితిలో ఒక అప్లికేషన్ మనకు సరైన భాగస్వామి ఎవరో చెబితే? ఆ ప్రేమను నమ్మగలమా? ఇదే ఈ సినిమా ప్రధానాశం.

ఈ సినిమాలో చెప్పిన అంశాలన్నీ కమర్షియల్‌గా, రిలేటబుల్‌గా ఉంటాయి' అన్నారు హీరో ప్రదీప్ రంగనాథన్.ఆయన హీరోగా నటించిన క్రేజీ లవ్‌స్టోరీ 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. కృతిశెట్టి కథానాయిక. విఘ్నేష్ శివన్ దర్శకుడు. నయనతార నిర్మాత. ఎస్‌జే సూర్య, యోగిబాబు కీలకపాత్రధారులు. ఈ నెల 10న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడారు. అగ్ర నిర్మాత దిల్‌రాజు, డైరెక్టర్ అనిల్ రావిపూడి ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. ఈ ప్రయోగాత్మక చిత్రం అందరికీ కనెక్టయ్యేలా, అర్థమయ్యేలా ఉంటుందని దర్శకుడు విఘ్నేష్ శివన్ తెలిపారు. ఈ సినిమాలో నటించడం పట్ల కథానాయిక కృతిశెట్టి ఆనందం వెలిబుచ్చింది.



### విజయ్‌తో ఎఫైర్ రూమర్లపై ఆసక్తికర పోస్టులతో

# స్పందించిన త్రిష

స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్, నటుడు విజయ్‌తో ప్రేమలో ఉన్నారంటూ సాగుతున్న ప్రచారంపై పరోక్షంగా స్పందించారు. ఈ ఊహాగానాలపై ఆమె నేరుగా వ్యాఖ్యానించకపోయినా, తన సోషల్ మీడియాలో పెట్టిన కొన్ని అర్థవంతమైన పోస్టులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అభిమానులు, నెటిజన్లు ఈ పోస్టుల వెనుక ఆంతర్యాన్ని విశ్లేషిస్తున్నారు. తన సోషల్ మీడియా ఖాతాలో త్రిష షేర్ చేసిన కోట్స్ ఆకర్షిస్తున్నాయి. 'మన శాంతికి భంగం కలిగించే దేన్నైనా వదిలేయాలి', 'మీ విలువ మీకు తెలిసినప్పుడు, ఇతరుల మాటలు మిమ్మల్ని బాధించలేవు' అనే అర్థం వచ్చేలా ఉన్న ఈ పోస్టులు.. తనపై వస్తున్న పుకార్లకు సమాధానంగానే పెట్టారని పలువురు భావిస్తున్నారు. కొన్నిసార్లు మౌనమే ఉత్తమ సమాధానం అనే భావనను కూడా ఆమె పంచుకున్నారు. గతంలో విజయ్, త్రిష జంటగా నటించిన 'లియో' సినిమా సమయంలో వీరి మధ్య ప్రేమాయణం సాగుతోందంటూ ప్రచారం మొదలైంది. ఇటీవల వీరిద్దరూ విదేశాల్లో కలిశారంటూ కొన్ని ఫోటోలు వైరల్ కావడంతో ఈ పుకార్లు మళ్లీ ఊపందుకున్నాయి. అయితే, ఆ ఫోటోలు మార్ఫింగ్ చేసినవని కొందరు కొట్టిపారేస్తున్నారు.ఐఈ రూమర్ల నడుమ త్రిష తన కెరీర్‌పైనే పూర్తి దృష్టి సారించారు. ప్రస్తుతం ఆమె పలు భారీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. అనవసరమైన ప్రచారాన్ని పట్టించుకోకుండా తన పని తాను చేసుకుపోతున్నారని ఆమె అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

# 15 ఏళ్లకే ఆ నరకం చూశాను

## – డీప్‌ఫేక్ ఫొటోలపై జాన్వీ కపూర్

టాలీవుడ్, బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో దూసుకుపోతున్న నటి జాన్వీ కపూర్, తన టీనేజ్ రోజుల్లో ఎదురైన ఒక చేదు అనుభవాన్ని పంచుకుంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన జాన్వీ, టెక్నాలజీ దుర్వినియోగం వల్ల తాను ఎదుర్కొన్న మానసిక వేదనను బయటపెట్టింది.

స్కూల్ రోజుల్లో జాన్వీకి కేవలం 15 ఏళ్లు ఉన్నప్పుడు, ఆమె ఫొటోను సాంకేతికతతో అసభ్యకరంగా మార్చి ఒక అశ్లీల వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. తన స్నేహితురాలు ఆ ఫొటోను చూపించే వరకు తనకు విషయం తెలియదని, అది చూసి ఏం చేయాలో పాలుపోక ఎంతో ఏడ్చానని ఆమె ఎమోషనల్ అయింది. సోషల్ మీడియాలో నైతికత ఉండదని ఆ చిన్న వయసులోనే తనకు అర్థమైందని, భవిష్యత్తులో ఇలాంటివి ఎదుర్కోవడానికి అప్పుడే మానసిక ధైర్యాన్ని పెంచుకున్నానని తెలిపింది. ఇప్పుడు తనపై వచ్చే నెగటివ్ కామెంట్లను లేదా మార్ఫింగ్ ఫోటోలను పెద్దగా పట్టించుకోనని జాన్వీ స్పష్టం చేసింది.

టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ ఇలాంటి సవాళ్లు తప్పవని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవడమే మార్గమని ఆమె యువతకు సూచించింది. కెరీర్ విషయానికి వస్తే... 'దేవర' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన జాన్వీ, ప్రస్తుతం రామ్ చరణ్ సరసన 'పెద్ది' సినిమాలో నటిస్తోంది. వీటితో పాటు మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులతో ఆమె బిజీగా ఉంది.



## అడివి శేష్ పంచ్... యంగ్ హీరోల మధ్య పోలికలపై సరికొత్త చర్చ



టాలీవుడ్‌లో యంగ్ హీరోల మధ్య పోటీ, పోలికలు ఎప్పుడూ హాట్ టాపిక్‌గా మారుతూనే ఉంటాయి. తాజాగా అడివి శేష్ చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో కొత్త చర్చకు దారి తీశాయి. ఆయన చెప్పిన కొన్ని మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, మరో యంగ్ హీరో గురించి ఊహాగానాలకు కారణమయ్యాయి. ప్రస్తుతం 'డెకాయిట్' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న అడివి శేష్, ఓ పోడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఓ యంగ్ హీరో గురించి పరోక్షంగా ప్రస్తావించారు.ఓ యాక్టర్ పేరు చెప్పను. నా ప్రొడ్యూసర్ బర్త్‌డే సందర్భంగా కలిశా. 'నువ్వు నా కంటే పెద్ద సినిమా చేశావు' అని చెప్పి షేక్ హ్యాండ్ ఇచ్చాడు అని తెలిపారు.అయితే ఆ మాటలు తనకు ఒక రకమైన పోలికల మధ్య పోటీలా అనిపించాయని శేష్ వెల్లడించారు. ఇక హీరోల మధ్య పోలికలపై తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ శేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టాప్‌లో ముందు పెద్ద హీరోలు ఉన్నారు. వారిని దాటాలని అనుకుంటే రజనీకాంత్, చిరంజీవి లాంటి లెజెండ్స్ ఉన్నారు. వారిని మించాలంటే షారుఖ్ ఖాన్ ఉన్నారు. ఇంకా ఆయనకన్నా టాప్ కావాలంటే టామ్ క్రూజ్ ఉన్నారు. పోలికలు ఎక్కడికి తీసుకెళ్తాయి? అని ప్రశ్నించారు. శేష్ వ్యాఖ్యల తర్వాత నెటిజన్లు ఆయన ఎవరిని ఉద్దేశించి మాట్లాడారో అని అన్వేషిస్తున్నారు. పలువురు యంగ్ హీరోల పేర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి.ఈ క్రమంలో సంబంధం లేని ఒక హీరో పేరు ఎక్కువగా ప్రస్తావించబడటంతో, ఆయన అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. తనకు ఈ వివాదంతో ఎలాంటి సంబంధం లేదని, అనవసరంగా తన పేరును లాగడంపై ఆ హీరో అసహనం వ్యక్తం చేసినట్లు టాక్ వినిపిస్తోంది. సోషల్ మీడియాలో వచ్చిన కామెంట్లు ఆ హీరోను ఇబ్బంది పెట్టినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో క్లారిటీ కోసం అడివి శేష్‌ను సంప్రదించాలనే ఆలోచన వచ్చినా, "జరిగిపోయిన విషయంపై మాట్లాడి ప్రయోజనం ఏముంది" అన్న భావనతో వెనక్కి తగ్గినట్లు ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా, ఒకవేళ శేష్ నుంచి కాల్ వచ్చినా స్పందించకూడదని కూడా నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక సినిమాల విషయానికి వస్తే, అడివి శేష్ నటిస్తున్న 'డెకాయిట్' సినిమా ఏప్రిల్ 10న విడుదలకు సిద్ధమవుతోంది. విభిన్న కథలను ఎంచుకుంటూ, హీరోగానే కాకుండా రచయితగా కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించిన శేష్, ఈ సినిమాతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకోవాలని చూస్తున్నారు.

### ఈ పాత్ర ఇంతవరకు కమల్ హాసన్‌కు కూడా

# దొరకలేదు: జేడీ చక్రవర్తి



తన తాజా చిత్రం 'గాయపడ్డ సింహం' ప్రమోషన్లలో నటుడు జేడీ చక్రవర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమాలో తన పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతుందో చెబుతూ, ఏకంగా విశ్వనటుడు కమల్ హాసన్ పేరును ప్రస్తావించారు. కమల్ హాసన్ తన కెరీర్‌లో ఎన్నో ప్రయోగాత్మక పాత్రలు చేసినప్పటికీ, 'గాయపడ్డ సింహం'లో తాను చేస్తున్నటువంటి విభిన్నమైన క్యారెక్టర్ ఆయనకు ఇప్పటివరకు దొరకలేదని పేర్కొన్నారు. అదే సమయంలో "కమల్ హాసన్ గారు ఒక అద్భుతం. ఆయన కాలి గోటికి కూడా నేను సరిపోను" అంటూ తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సినిమాలో తరుణ్ భాస్కర్, ఫరియా అబ్దుల్లా హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. స్వీకార్ అగస్తీ సంగీతం అందిస్తుండగా, పవన్ సాదినేని సమర్పణలో ఈ చిత్రం రూపొందుతోంది. విభిన్నమైన కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమా ఏప్రిల్ నెలలో ప్రేక్షకుల ముందుకు రానుంది. మరోవైపు, జేడీ చేసిన ఈ కామెంట్స్‌తో సినిమాలోని ఆయన క్యారెక్టర్ ఎలా ఉండబోతుందనే ఆసక్తి నెటిజన్లలో పెరిగింది. ట్రోల్స్ వస్తాయని ముందే ఊహించిన జేడీ, తన పాత్రలోని డెప్త్ గురించి చెప్పడానికే ఈ ఉదాహరణ (కమల్) తీసుకున్నానని స్పష్టం చేశారు.

## ఉచితకంటిఆపరేషన్ బస్సును ప్రారంభించిన.
# కాంగ్రెస్ నాయకులు దొడ్డ బాలాజీ.

**ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో.**

**శీను బాబు సహకారంతో.**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా ముత్తారంలో ఈనెల 3,4. తేదీల్లో శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి పరీక్ష అనంతరం కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి నాయకులు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు వారికి కేటాయించిన తేదీల ప్రకారం హైదరాబాదు పుష్పగిరి కంటి ఆసుపత్రికి ఆపరేషన్ అవసరమైన వారిని తీసుకెళు న్న బస్సును జండా ఊపి ప్రారంభించిన ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ పేద ప్రజల కోసం ఇలాంటి కార్యక్రమాలు చేస్తే శ్రీధర్ బాబు కూడా అభినందిస్తారు శీను బాబు కూడా ఎంతో ఆనందిస్తారు, ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, సింగల్ విండో మాజీ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, వార్డు సభ్యులు . చందు, దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నవభారత రాజ్యాంగ నిర్మాత
# బాబాసాహెబ్ అంబేద్కర్.

**అణగారిన వర్గాల కోసం అనునిత్యం కృషిచేసిన అంబేద్కర్**

**ప్రపంచ మేధావని కొనియాడిన గొప్పవ్యక్తి అంబేద్కర్.**

**అంబేద్కర్ క్యాలెండర్లు ఆవిష్కరించిన మాల మహానాడు నాయకులు.**



మంథని ( ప్రశ్న న్యూస్) గోదావరిఖని మాల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం కోసం పోస్టర్ ఆవిష్కరణ బైక్ ర్యాలీ అంబేద్కర్ భారీ చిత్రపట ఊరేగింపు కార్యక్రమం భాస్కర్ రావు భవన్లో సమావేశము, మాలెం మధు అధ్యక్షతన జనరల్ సెక్రెటరీ మర్రి ఐలయ్య, కార్పొరేటర్లు మాలసంఘ పెద్దల ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమమునికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్లులు నీలకంటి రాము దొంత శ్రీనివాస్, దాసరి విజయ్, ఎలుకలపల్లి సర్పంచ్ ఎరుకల అంజి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ పెద్దలు మాట్లాడుతూ 14న జరగబోయే భారీ ర్యాలీలో మాలలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా రేంజర్ల రాజేష్, మందాల భాస్కర్, డానియల్, రాహుల్ తదితరులు పాల్గొననున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పెద్దపల్లి ఎంప్లాయిస్ అసోసియేషన్ టీం జనరల్ సెక్రటరీ అందుగుల రాజేశం, కోశాధికారి నంది నరేష్, జన విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు, మాల సంఘం సలహాదారులు దేవా వెంకటేశం, మాల పత్రిక ప్రతినిధి కడమండ శ్రీహరి, ముఖ్య సలహాదారులు పిట్టల వెంకటి, ట్రెజరర్ ఎరుకల లింగమూర్తి , బొమ్మక వెంకటేశ్వర్లు, దాసరి రామస్వామి, దాసరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ-చందుర్తి ప్రాంతాల్లో
# కొత్త 33/11 కేవీ ఉపకేంద్రాలు

**- రైతులకు, వినియోగదారులకు ఊరట**

**- క్షేత్రస్థాయిలో స్థలాల పరిశీలన - ప్రాజెక్ట్ డైరెక్టర్ మోహన్ రెడ్డి**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ-చందుర్తి ప్రాంతాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కీలక అడుగు పడింది. టీ.జీ.ఎన్.పీ.డీ.సీ.ఎల్. వరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. మోహన్ రావు సోమవారం ప్రతిపాదిత 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో ఏర్పాటు చేయనున్న ఉపకేంద్ర స్థలాన్ని పరిశీలించిన ఆయన, ఈ ప్రాజెక్ట్ పూర్తయితే దేవస్థానానికి విద్యుత్ అంతరాయాలు పూర్తిగా నివారించబడతాయని తెలిపారు. అనంతరం చందుర్తి మండలంలోని ఎనగల్, లింగంపేట గ్రామాల్లో ప్రతిపాదిత ఉపకేంద్రాల స్థలాలను సందర్శించారు. ఈ ఉపకేంద్రాలు నిర్మాణంలోకి వస్తే రైతులు ఎదుర్కొంటున్న లో-వోల్టేజ్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని, వ్యవసాయానికి సరిపడా నాణ్యమైన విద్యుత్ అందుతుందని పేర్కొన్నారు. అలాగే గృహ, వాణిజ్య వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ఈ ప్రాజెక్ట్ దోహదపడుతుందని తెలిపారు. ప్రాజెక్ట్ విజయవంతానికి ప్రజల సహకారం అవసరమని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. బిక్షపతి, డిఈ అంజయ్య, ఏ.డి.ఈ గంగాధర్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామపంచాయతీగా సూరాయపల్లె.

**- సూరయ్య పల్లి గ్రామపంచాయతీ ఆదర్శ గ్రామపంచాయతీగా అభివృద్ధి.**

**- 36 గ్రామపంచాయతీలలో సూరాయపల్లె ముందంజలో ఉంటుంది.**

**- సూరయ్య పల్లెను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తీరుతా. - సర్పంచ్ ఆర్ల నాగరాజు**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండలంలోని సూరయ్య పల్లె గ్రామపంచాయతీ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో అభివృద్ధి పతములో దూసుకెళ్తుంది సూరాయపల్లె పరిసరాల ప్రాంతంలో పిచ్చి మొక్కలను తొలగించడం తొలగిస్తూ ప్రజల



అవసరాలకు అనుగుణంగా పాములు తేళ్లు విష సర్పాల భారీ నుండి ప్రజలను రక్షించడం కోసం అన్ని రకాల వీధి దీపాలను గ్రామపంచాయతీలో పెట్టించడం జరిగినది రైతు వేదిక నుండి తెనుగు గూడెం వరకు సిసి రోడ్డు పోచమ్మ గుడి వరకు వేయడం జరిగినది చుట్టుపక్కల మురుగునీరు నిలవకుండా వ్యాధులు



ప్రబలకుండా పరిశుభ్రత కోసం మంచి నీటిని నిలువ చేస్తూ ప్రజల దాహార్తి తీరుస్తున్నాము ప్రజల దాహార్తి కోసం 16 బోర్లు మంజూరు చేయించడం జరిగినది మైసమ్మ టెంపుల్ దగ్గర నుండి సెంట్రల్ లైటింగ్ సిస్టమును అమర్చడం జరిగినది అన్ని రకాల సౌకర్యాలను సమకూర్చాము గ్రామపంచాయతీ ప్రజలను మంథనికి రాకుండా సూరాయపల్లి గ్రామంలోని వారపు

సంతను ఏర్పాటు చేశాము పల్లె దవాఖాన కూడా ప్రజల ఆరోగ్య సౌకర్యాల కోసం ఏర్పాటు చేయడం జరిగినది 15 గుంటల ఆబాది భూమిని సూరయ్య పల్లె గ్రామపంచాయతీ సాధీనం చేసుకోవడం జరిగినది దానిలోనే వాట్ ప్రజల సౌకర్యం కోసం వాటర్ ప్లాంట్ నిర్మించాము. సింగరేణి వాళ్ల గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం 300 చెట్లను పెంచే కార్యక్రమం చేపట్టి ప్రజల సుఖసంతోషాలకు ఆ హాల్లాదకర వాతావరణం కోసం పరిశుభ్రత పచ్చదనం కోసం గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడపడానికి మూడు పువ్వుల ఆరు కాయలుగా శీను బాబు సహకారంతో ఈ గ్రామపంచాయతీని ఆదర్శంగా గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి నా వంతు కృషి ఎంతగానో ఉంటుంది అవాక్కులు చేవాక్కులు చెప్పే వారికి అభివృద్ధి అంటే ఏందో చూపిస్తానని ప్రజలకు మాటిస్తున్నాను ప్రజల సౌకర్యార్థం వారికి అందుబాటులో ఉంటూ ఏ చిన్న సమస్య వచ్చినా వారి సమస్యను తీర్చి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం పాటుపడతానని నేను ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇస్తున్నాను.

## ఎమ్మెల్యే సత్యం ఆదేశాలతో
# విద్యుత్ పనులకు గ్రీన్ సిగ్నల్

**- కొండపోచమ్మ ఆలయం నుండి**

**వట్టెంల రోడ్డు వరకు విద్యుత్ సదుపాయం**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, చొప్పదండి నియోజకవర్గంలోని బోయినిపల్లి మండలం,కోరెం గ్రామంలో విద్యుత్ సదుపాయాల మెరుగుదలకు కీలక నిర్ణయం తీసుకున్నారు. టీ.జీ.ఎన్.పీ.డీ.సీ.ఎల్. సిరిసిల్ల సర్కిల్ డిఈ అంజయ్య,చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం సూచనల మేరకు కొండ పోచమ్మ ఆలయాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయం నుండి వట్టెంల రోడ్డు వరకు దాదాపు 20 విద్యుత్ స్తంభాలతో సింగిల్ ఫేజ్ కరెంట్ అందించేందుకు వెంటనే చర్యలు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామ ప్రజలకు సులభంగా విద్యుత్ అందేలా ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో గ్రామంలో మౌళిక వసతులు మరింత మెరుగుపడతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. కోరెం గ్రామ ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం,డిఈ అంజయ్య లకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# పాత కక్షతో దాడి - నిందితుడి అరెస్టు

**- బోయినిపల్లి ఎస్సై : రమాకాంత్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం,జగ్గారావుపల్లి గ్రామానికి చెందిన బొజ్జ ధర్మయ్య అలియాస్ ధర్మేందర్, పాత కేసు ఉపసంహరించుకోవాలని ఒత్తిడి చేస్తూ అదే గ్రామానికి చెందిన పొన్నం రాజు ఇంటికి వెళ్లి బీర్ సీసాతో దాడి చేసి గాయపరిచాడు. అడ్డుకోవడానికి వచ్చిన కుమార్తెపై కూడా దాడి చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితుడిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు బోయినిపల్లి ఎస్సై రమాకాంత్ తెలిపారు.

# కార్యకర్తల కృషితో బీజేపీ అభివృద్ధి

**- భాజపా మండలాధ్యక్షులు : ఎడపల్లి పరశురామ్**

**- బోయినిపల్లిలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ఆవిష్కరించి, శ్యామ ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ మాట్లాడుతూ, దేశ ఏకత్వం కోసం ముఖర్జీ చేసిన త్యాగం, "అంత్యోదయ" ద్వారా ఉపాధ్యాయ ఇచ్చిన మార్గదర్శకత బీజేపీకి పునాది అని తెలిపారు. కార్యకర్తల కృషితో బీజేపీ పార్టీ ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉదారి నరసింహాచారి, గుడి రవీందర్ రెడ్డి,బొంగాని అశోక్ గౌడ్, సుంకపాక ప్రభు, పసిగంటి వెంకటేశం, మెరుపుల గంగాధర్ గౌడ్, కొనుకటి హరీష్, రాజూరి కిరణ్, మిర్యాల శరత్ చంద్రారెడ్డి, మారం ఉపేందర్, స్వామి కుమార్, మినుకుల శ్రీనివాస్, పాలోజు రాజేంద్రప్రసాద్, ఇల్లందుల బాలయ్య, జనగామ లక్ష్మణ్, ఇల్లందుల పరిషయ్య,గొట్ల అయిలయ్య, రజినీకాంత్, అనిల్, వినయ్, ధర్మేంద్ర,దూస శ్రీకాంత్, సింగర్ వెంకటేష్, చంద్రయ్యతో పాటు బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్ లో
# శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**- మండల విద్యాధికారి : శ్రావణ్ కుమార్**

**- ఘనంగా అటల్ టింకరింగ్ 2026 ఎక్స్పో**

**- విద్యార్థుల ఆవిష్కరణలకు ప్రశంసలు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో సోమవారం కోడింగ్ యంత్రా లెర్నింగ్ సొల్యూషన్స్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో అటల్ టింకరింగ్ - 2026 ఎక్స్పో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ ఎక్స్పోలో మొత్తం 40 ప్రాజెక్టులు ప్రదర్శించగా, నిత్య జీవితంలో ఉపయోగపడే సైన్స్ ఆధారిత పలు వినూత్న ఆవిష్కరణలను విద్యార్థులు రూపొందించారు. ముఖ్యంగా అబ్సకిల్ అవాయిడింగ్ రోబో, క్లాస్‌రూమ్ డిస్టర్బెన్స్ మానిటరింగ్ సిస్టమ్, ఆల్కహాల్ డిటెక్షన్ అండ్ ఇంజిన్ లాకింగ్ సిస్టమ్ ఫర్ వెహికల్స్ వంటి ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ శ్రావణ్ కుమార్ విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు ఎంతో వినూత్నంగా ఉన్నాయని, భవిష్యత్తులో మరిన్ని ఆవిష్కరణలు చేయాలని ప్రోత్సహించారు. అలాగే రాష్ట్ర, జాతీయ స్థాయిలో విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎంఈఓ చేతుల మీదుగా పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ ఇంచార్జి గొళ్ళె శ్రీనివాస్, సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపాల్ ఏరువ రఘునాథ్ అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## మోదీ నాయకత్వంలో
# భారతీయ జనతా పార్టీ బలోపేతం

**- భాజపా వేములవాడ పట్టణ అధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్**

**- వేములవాడ లో ఘనంగా బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవం**





వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ పార్టీ జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1980లో భారతీయ జనసంగ్ నుంచి ప్రారంభమైన బీజేపీ కేవలం రెండు ఎంపీ స్థానాలతో తన ప్రస్థానం మొదలుపెట్టి, నేడు దేశవ్యాప్తంగా ప్రధాన రాజకీయ శక్తిగా ఎదిగిందన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో వరుసగా మూడోసారి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం పార్టీ బలాన్ని సూచిస్తుందని తెలిపారు. రాజకీయ పార్టీ అయినప్పటికీ దేశ సేవ, ధర్మ పరిరక్షణే లక్ష్యంగా పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిన్నింటి హనుమాన్లు, రేగుల రాజ్‌కుమార్, బోనాల శివ, వివేక్ రెడ్డి, అన్నం నరసయ్య, నామాల శేఖర్, నేరేళ్ల సాయి, బిల్ల కృష్ణ, గుడిసె మనోజ్, కేసరి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని కమర్షియల్ నిర్మాణం

## అధికారుల మౌనం ఎందుకు.?

## మెట్టుగూడలో సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణం జోరు




తార్నాక (ప్రశ్న న్యూస్)మెట్టుగూడ సర్కిల్ పరిధిలోని అడ్డగుట్ట రహదారిపై ఎలాంటి అనుమతులు లేకుండా లేకుండా కమర్షియల్ నిర్మాణాలు జరుగుతున్న ఘటనలు స్థానికంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రహదారిపైనే భారీగా నిర్మాణం చేపట్టడం అందులో వైన్స్ షాప్ ప్రారంభించడం మున్సిపల్ చట్టాలను బహిరంగంగా ఉల్లంఘించడం అని స్థానికులు మండిపడుతున్నారు. ఈ నిర్మాణం వెనుక మాజీ చైన్ మెన్ వెంకటేష్ ఉన్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### అనుమతులే లేకుండా నిర్మాణం, టౌన్ ప్లానింగ్ ఎక్కడ.?

సాధారణంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడితే టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే కూల్చి వేయాలి. కానీ ఇక్కడ అలాంటి చర్యలు ఏవీ కనిపించడం లేదు. కనీసం ఒక నోటీసు కూడా ఇవ్వకుండా నిర్మాణం కొనసాగుతుండటం వెనక అనేక అనుమానాలకు తావిస్తోంది. అసలు సిబ్బంది అధికారులు డ్యూటీ చేశారా.? చేస్తున్నారా.? చేస్తే ఎలాంటి అనుమతులు లేకుండా స్టిల్ట్ 2 నిర్మాణం జరుగుతుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదు స్టిల్ట్ లో షట్టర్ వేసిన కూడా పట్టించుకోకపోవడం వెనుక లంచాలే కారణమా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.
అధికారుల నిర్లక్ష్యమా.? లేక లంచాలతో కళ్లుమూసుకున్నారా.?

### మున్సిపల్ శాఖలో అక్రమ నిర్మాణాలకు

### అధికారులపై

లంచాల ఆరోపణలతో మున్సిపల్ శాఖపై, అధికారులపై పూర్తిగా నమ్మకం దెబ్బతింది.
ఈ అక్రమ నిర్మాణానికి సంబంధించి టౌన్ ప్లానింగ్ సిబ్బంది లంచాలు తీసుకున్నారన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. నిర్మాణదారుడు స్థానిక ఎమ్మెల్యే పేరు చెప్పి అధికారులను ప్రభావితం చేస్తున్నాడని ప్రజలు అంటున్నారు. దీంతో అధికారుల వ్యవహారంపై ప్రజల్లో నమ్మకం దెబ్బతింటోంది. ఇలాంటి అనుమతులు లేకుండా ఇంత దర్జాగా నిర్మాణం జరుగుతుంటే అసలు సిబ్బంది అధికారులు ఏం చేశారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రహదారిపై నిర్మాణం, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా మున్సిపల్ నిబంధనలను తుంగలో తొక్కి
రహదారిపైనే నిర్మాణం చేపట్టడం వల్ల వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ సమస్యలు పెరిగే అవకాశం ఉండటంతో పాటు ప్రమాదాల ముప్పు కూడా ఉంది. ప్రజల సౌకర్యం కోసం ఉండాల్సిన రహదారులు వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకోవడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.


### జిహెచ్ఎంసి ఆదాయానికి గండి..

ఎలాంటి అనుమతులు లేకుండా మెట్టుగూడ సర్కిల్ పరిధిలో అడ్డగుట్ట రహదారిపై నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల వల్ల జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా నష్టం వాటిల్లుతోందని అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేస్తే ప్రభుత్వానికి ఫీజులు, పన్నులు వస్తాయి. కానీ అక్రమంగా నిర్మాణాలు చేయడం వల్ల ఈ ఆదాయం పూర్తిగా ప్రభుత్వం కోల్పోతుంది, లంచాలు తీసుకొని అధికారుల జేబులు నిండుతున్నాయి తప్ప ప్రభుత్వానికి ఎలాంటి లాభం లేక నష్టమే మిగులుతుందని స్థానికులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం పరిస్థితిని మరింత దిగజారుస్తోంది.
పూర్తిస్థాయిలో విజిలెన్స్ విచారణ చేయించాలి..ఎలాంటి అనుమతులు లేకుండా అడ్డగుట్ట రహదారిపై కమర్షియల్ భవన నిర్మాణ ఘటనపై విజిలెన్స్ అధికారులు సమగ్రంగా విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో సికింద్రాబాద్ సర్కిల్, ప్రస్తుతం మెట్టుగూడ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదో.? లంచాలు తీసుకున్నారా.? అనే విషయాలను వెలికి తీయాలని ప్రజలకు పూర్తి వివరాలను తెలపాలని కోరుతున్నారు. ప్రోత్సహించిన సిబ్బంది, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటేనే ఇటువంటి అక్రమాలకు చెక్ పడుతుందని
ఇలాంటి అక్రమ నిర్మాణాల నేపథ్యంలో ప్రభుత్వంపై కూడా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిహెచ్ఎంసి కమిషనర్ల పాలనలో లోపాలు ఉన్నాయా.? లేక అధికారులపై నియంత్రణ కోల్పోయిందా.? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. జోనల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి కమిషనర్లు అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే మున్సిపల్ అధికారులపై ప్రజల్లో అసంతృప్తి మరింత పెరిగే ప్రమాదం ఉంది.కాబట్టి అడ్డగుట్ట రహదారిపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా.? లేక నిర్లక్ష్యానికి నిదర్శనంగా మిగిలిపోతుందా.? అన్నది ఇప్పుడు చూడాల్సిన విషయం.

# అక్రమ నిర్మాణాలతో ప్రాణాలు పోతున్న పట్టించుకోరా

- ప్రజల ఫిర్యాదులపై అధికారుల స్పందన ఉండదా
- చర్యలు తీసుకోమంటే సెటిల్మెంట్ చేసుకొని మౌనంగా ఉన్నారా
- జిహెచ్ఎంసి అధికారుల తీరుపై ఎం ఆర్ శ్రీనివాస్ ఆగ్రహం

తార్నాక(ప్రశ్న న్యూస్) తార్నాక సర్కిల్ పరిధిలో అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారా లేదా అన్న సందేహం వ్యక్తమవుతోందని టిపిసిసి కార్యదర్శి ఎం ఆర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. తాజాగా మధురానగర్‌లో


TELANGANA PRADESH CONGRESS COMMITTEE
GANDHI BHAVAN, HYDERABAD - 500001
M.R. Srinivas Rao
Secretary





జరిగిన విషాద ఘటన ఈ నిర్లక్ష్యానికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచింది. మధురానగర్‌లో అనుమతులు లేకుండా నిర్మాణం కొనసాగుతున్న భవనంలో పని చేస్తున్న కార్మికుడు ప్రమాదవశాత్తు పై అంతస్తు నుండి కిందపడిపడి మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని టిపిసిసి కార్యదర్శి ఎం.ఆర్. శ్రీనివాసరావు ఫిబ్రవరి 27న తార్నాక సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల పనితీరుపై అనుమానాలు రేకెత్తిస్తోందన్నారు. ఈ సందర్భంగా ఎం.ఆర్. శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు తీస్తున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు లంచాలు తీసుకుని వాటిని ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు. మున్సిపల్ నిబంధనలను పూర్తిగా పక్కనపెట్టి నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ, డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు కనీసం పరిశీలన చేయకుండా ఉండటం బాధాకరమని అన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి,ప్రజల ప్రాణాలు పణంగా పెట్టి అక్రమ నిర్మాణాలు కొనసాగుతుంటే వాటిని నిలిపివేయాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు. మధురానగర్ ఘటనలో కార్మికుడి మృతి జరిగినప్పటికీ ఇప్పటికీ ఆ భవనం పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తార్నాక సర్కిల్ అధికారుల తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ ఘటనను మున్సిపల్ అధికారులు తేలికగా తీసుకోవడం ప్రజలలో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోందన్నారు.
అక్రమంగా నిర్మించిన భవనాన్ని వెంటనే కూల్చివేయాలని ఆయన డిమాండ్ చేశారు. భవన యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేసిన అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించిన అధికారుల పై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఎం ఆర్ కోరారు. లేకపోతే ఈ అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సికింద్రాబాద్ జోన్, తార్నాక సర్కిల్ అధికారుల బాధ్యతారాహిత్యాన్ని బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. ఇటీవల నగరంలో చోటుచేసుకుంటున్న అక్రమ నిర్మాణాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈ సంఘటన మరింత ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రజల భద్రతను పక్కనబెట్టి జరుగుతున్న నిర్మాణాలు ఎప్పుడు ఎలాంటి ప్రమాదాలకు దారితీస్తాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ వెంటనే స్పందించి సికింద్రాబాద్ జోన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎం ఆర్ కోరారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకుంటేనే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని ఎం ఆర్ శ్రీనివాసరావు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# నిరంతరం అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ

### అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

### సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న అపోహల వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూట్నీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డు జారీ చేయడం జరుగుతుందని, కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె కమిషనర్ కమిషనర్ది ప్రకటనలో కోరారు.

## స్వయంగా కిచెన్‌లోకి వెళ్లి

# కిచిడీ నేర్పిన మోదీ

### - షిమ్లాలో బీజేపీ నేత భార్యకు వంట నేర్పిన ప్రధాని



**షిమ్లా (ప్రశ్న న్యూస్)** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఆహారంలో కిచిడీ అంటే చాలా ఇష్టమని అందరికీ తెలుసు. అయితే, ఆయన కేవలం కిచిడీ తినడమే కాదు, దాన్ని ఎలా వండాలో కూడా నేర్పిస్తారని చాలా తక్కువ మందికి తెలుసు. ముఖ్యంగా సగ్గుబియ్యం కిచిడీ తయారీలో తనకున్న నైపుణ్యాన్ని ఓ మహిళకు స్వయంగా నేర్పిన ఆసక్తికర ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. 1997లో నవరాత్రి సమయంలో ఈ ఘటన జరిగింది. అప్పుడు హిమాచల్ ప్రదేశ్ బీజేపీ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా ఉన్న మోదీ, షిమ్లాలోని పీటర్‌హాఫ్ హోటల్‌లో బస చేశారు. స్థానిక బీజేపీ నేత దీపక్ శర్మ భార్య సీమా శర్మ, మోదీ కోసం కిచిడీ వండారు. కానీ అది ఆయనకు అంతగా నచ్చలేదు. దీంతో మోదీ స్వయంగా వంటగదిలోకి వెళ్లి, రుచికరమైన సగ్గుబియ్యం కిచిడీని ఎలా తయారు చేయాలో ఆమెకు నేర్పించారు.ఆ నాటి నుంచి తాను మోదీ నేర్పిన పద్ధతిలోనే కిచిడీ వండుతున్నానని సీమా శర్మ పలు సందర్భాల్లో గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందు దాల్ కిచిడీ వండుకునేవాడినని మోదీ కూడా పలు సందర్భాల్లో చెప్పారు. ఇక సగ్గుబియ్యం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది తేలికగా జీర్ణమవడంతో పాటు, గ్లూటెన్ రహితం కావడం వల్ల చాలామందికి అనువైన ఆహారం. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. సగ్గుబియ్యంతో కిచిడీనే కాకుండా వడ, ఉప్మా, పాయసం వంటి అనేక రకాల వంటకాలు తయారు చేసుకోవచ్చు. వ్రతాల సమయంలో, సాధారణ రోజుల్లోనూ దీన్ని ఎక్కువగా వినియోగిస్తుంటారు. ప్రధాని నేర్పిన ఈ వంటకం కథ మాత్రం ఎందరికో స్ఫూర్తినిస్తోంది.

# ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి

### - గెజిట్ విడుదల చేసిన కేంద్రం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తి చట్టబద్ధత ఏర్పడింది. అమరావతిని ఏపీ ఏకైక రాజధానిగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం నేడు అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రపతి ఆమోదం తర్వాత కేంద్ర న్యాయశాఖ ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేయడంతో అమరావతికి సంపూర్ణ చట్టబద్ధత లభించినట్లయింది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అమరావతి రాజధాని సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి పార్లమెంటుకు పంపిన విషయం తెలిసిందే. అక్కడ లోక్‌సభ, రాజ్యసభ రెండూ ఈ బిల్లుకు ఆమోదం తెలిపాయి. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేయడంతో, దీనికి అధికారిక ముద్ర పడింది. ఈ ప్రక్రియలన్నీ పూర్తవడంతో కేంద్ర న్యాయశాఖ తుది నోటిఫికేషన్ జారీ చేసింది. 2014 నాటి సీఆర్డీయే చట్టంలో పొందుపరిచిన అమరావతిని రాజధానిగా నోటిఫై చేస్తున్నట్లు ఇందులో స్పష్టం చేసింది. ఈ సవరణ చట్టం 2024 జూన్ 2వ తేదీ నుంచే అమల్లోకి వచ్చినట్లుగా (రెట్రోస్పెక్టివ్ ఎఫెక్ట్) గెజిట్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లోని సెక్షన్ 5, సబ్-సెక్షన్ (2)లో ఉన్న "కొత్త రాజధాని ఉంటుంది" (ఏ న్యూ క్యాపిటల్) అనే పదబంధం స్థానంలో "అమరావతి కొత్త రాజధానిగా ఉంటుంది" (అమరావతి షల్ బీ ది న్యూ క్యాపిటల్) అని మార్పు చేశారు. ఈ సవరణ ద్వారా 'అమరావతి' అనే పదానికి కూడా చట్టంలో స్పష్టత ఇచ్చారు. 'అమరావతి' అనగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) చట్టం, 2014 నిబంధనల ప్రకారం నోటిఫై చేయబడిన రాజధాని నగర ప్రాంతాలు అని వివరణ జోడించారు. రాష్ట్రపతి ఆమోదం, గెజిట్ ప్రచురణతో ఈ చట్ట సవరణ పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చినట్లయింది.

# నాసా ఆర్టెమిస్-2 సంచలనం

### - చంద్రుడిని దాటి సరికొత్త చరిత్రకు సిద్ధం



**వాషింగ్టన్ (ప్రశ్న న్యూస్)** అంతరిక్ష ప్రయాణ చరిత్రలో మానవులు మరో అద్భుతమైన మైలురాయిని అందుకోబోతున్నారు. నాసా ఆర్టెమిస్-2 మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములతో కూడిన బృందం, ఇప్పటివరకు మనుషులు ప్రయాణించిన దూరాన్ని అధిగమించి సరికొత్త రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఫ్లోరిడా నుంచి గత వారం ఆరియన్ క్యాప్సూల్‌లో బయల్దేరిన ఈ బృందం సోమవారం చంద్రుడి గురుత్వాకర్షణ క్షేత్రంలోకి విజయవంతంగా ప్రవేశించింది. సోమవారం సాయంత్రం (ఈస్టర్న్ టైమ్ ప్రకారం) భూమి నుంచి సుమారు 2,52,757 మైళ్ల దూరానికి ఈ బృందం చేరుకోనుంది. 1970లో అపోలో-13 మిషన్ నెలకొల్పిన రికార్డు కంటే ఇది 4,102 మైళ్లు ఎక్కువ. దీంతో మానవ అంతరిక్ష యానంలో ఇది ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోనుంది. నాసా వ్యోమగాములు రీడ్ వైజ్‌మన్, విక్టర్ గ్లోవర్, క్రిస్టినా కోచ్‌తో పాటు కెనడియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన జెరెమీ హాన్సెన్ ఈ బృందంలో ఉన్నారు.దాదాపు 10 రోజుల పాటు సాగే ఈ యాత్రలో వ్యోమగాములు చంద్రుడి చీకటి భాగం (ఫార్ సైడ్) మీదుగా ప్రయాణిస్తారు. ఆ సమయంలో చంద్రుడు రేడియో సిగ్నళ్లను అడ్డుకోవడం వల్ల కొద్దిసేపు భూమితో సంబంధాలు తెగిపోతాయి. ఈ ప్రయాణంలో చంద్రుడి అంచుల నుంచి భూమి ఉదయించడం (ఎర్త్‌రైజ్) వంటి అరుదైన, అద్భుతమైన దృశ్యాలను తమ కెమెరాలలో బంధించనున్నారు. 2028 నాటికి చంద్రుడిపై మళ్లీ మనిషిని దించాలనే బృహత్తర లక్ష్యంతో నాసా చేపట్టిన ఆర్టెమిస్ కార్యక్రమంలో ఈ యాత్ర ఒక కీలక ముందడుగు. భవిష్యత్తులో చంద్రుడిపై దీర్ఘకాలిక స్థావరం ఏర్పాటు చేయడం, అంగారక గ్రహ యాత్రలకు సన్నాహాలు చేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశాలు. హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్ నుంచి శాస్త్రవేత్తలు ఈ మిషన్‌ను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588